






# అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గురువారం 11 సెప్టెంబర్ 2025 పేజీలు : 04


❖ రాయలసీమను రతనాల సీమగా మారుస్తా..

❖ సీమ అభివృద్ధికి ఎన్నో పరిశ్రమలు తీసుకొస్తా

❖ బిటిపి, హంద్రీనీవా ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తా

❖ అనంతపురం బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



# అనంతపురం జిల్లా అభివృద్ధికి బ్లూ ప్రింట్ తయారు చేశా..



వేదికపై మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలు

**అనంతపురం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త బ్యూరో**

కరువుకు నిలయమైన అనంతపురం జిల్లాలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు బ్లూ ప్రింట్ తయారు చేశానని, రాయలసీమను రతనాల సీమగా చేస్తానని, వివిధ పరిశ్రమలు, వివిధ రూపాల్లో అభివృద్ధి కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతానని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వెల్లడించారు. అనంతపురంలో ఏర్పాటు బుధవారం సాయంత్రం జరిగిన సూపర్‌సిక్స్–సూపర్‌హిట్ విజయోత్సవ సభకు ముఖ్య అతిథులుగా సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, ఇతర కేంద్ర, రాష్ట్ర మంత్రులు, రాష్ట్ర నలుమూలల నుంచి ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు హాజరయ్యారు. అట్టహాసంగా జరిగిన బహిరంగ సభకు టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, ఇతర అభిమానులు పెద్ద ఎత్తున హాజరు కావడంతో ఆ పార్టీ నేతల్లో ఉత్సాహం నెలకొంది. ఈ బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ.. అనంతపురం జిల్లాలో ఫ్యాక్షన్ నిర్మూలనకు సాగునీటి సౌకర్యాల పెంపునకు తెలుగుదేశం పార్టీ ఎంతో కృషి చేసిందని ఆయన వివరించారు. ఎవరు అడ్డువచ్చినా రాయలసీమలో అభివృద్ధి కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతామని, రాయలసీమలో ఎలక్ట్రానిక్స్, డ్రోన్ పరిశ్రమలు, సోలార్, పవన విద్యుత్ తదితర హబ్‌లను అభివృద్ధి చేస్తామని, హార్టికల్చర్‌ను ఇంకా అభివృద్ధి చేస్తామని సీఎం చంద్రబాబునాయుడు వెల్లడించారు. ఎన్నికల ముందు ఎంత ఉత్సాహంగా కసిగా ఉన్నారో.. నేడు సభలో కూడా తెలుగు తమ్ముళ్లు, జన సైనికులు ఉత్సాహం కనిపిస్తోందన్నారు. ఈ సభ రాజకీయాల కోసం కాదు, ఓట్ల కోసం కాదు ఇప్పుడే ఎన్నికలు కూడా లేవు. బాధ్యతలు గల ప్రభుత్వంగా కూటమి ఇచ్చిన మాట నెరవేర్చిందని చెప్పడాకే ఇక్కడికి వచ్చామన్నారు. గత ప్రభుత్వం ప్రజా వేదిక కూల్చి వేతతో పాలన మొదలు పెట్టి రాష్ట్రాన్ని అఘాదాల్లోకి నెట్టిందని, 10 లక్షల కోట్ల అప్పులు, తప్పులు, పాపాలు, ఆక్రమణలు, వేదింపులతో అంతటా అశాంతి, అభద్రత కల్పించారని ఆయన విమర్శించారు. 93 కేంద్ర ప్రయోజిత పథకాలను నిలిపివేశారని కూడా గత వైసిపి ప్రభు త్వంపై చంద్రబాబు విమర్శ చేశారు. 15 నెలలుగా అనేక సవాళ్లను అధిగమించి ఒక్కొ అడుగు వేస్తూ రాష్ట్రాన్ని మళ్లీ గాడిన పెడుతున్నామని, నిర్వీర్యమైన వ్యవస్థను సరిదిద్ది మాట ఇచ్చినట్లు అన్ని పథకాలు అమలు చేస్తున్నామని ఆయన వెల్లడించారు. మేము ప్రకటించిన పథకాలపై నాడు హేళన చేశారని అన్ని అమలు చేశామన్నారు. పింఛన్ల పెంపు, మెగా డిఎస్సీ, తల్లికి వందనం, ఫ్రీ బస్సు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, దీపం–2 పథకాలను అమలు చేశామని ఆయన వివరించారు. ఫ్రీ బస్సు పథకం ద్వారా మహిళలు రాష్ట్రంలో ఎక్కడికైనా ప్రయాణించే వెసులుబాటు కల్పించామన్నారు. అన్నదాత సుఖీభవ కింద కేంద్రంతో కలిసి ఏడాదికి మూడు విడతల్లో 20వేలు ఇస్తామన్నాం, తొలి విడతగా ఇప్పటికే ఏడు వేలు ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు. కూటమి ప్రభుత్వంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జిఎస్‌టి సంస్కరణల ద్వారా పన్నులు తగ్గి, నిత్యావసర వస్తువులు తగ్గనున్నాయని తద్వారా పేదల కొనుగోలు శక్తి పెరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం యూనివర్సల్ హెల్త్ స్కీంను తీసుకొచ్చిందని, పేదల వైద్య ఖర్చులు తగ్గుతాయన్నారు. అర్చకులు, ఇమామ్, మౌజంలు, పాస్టర్ల గౌరవ వేతనం పెంచాం, ఎస్సీల చిరకాల ఆకాంక్ష అయిన వర్గీకరణ ఎవరికీ నష్టం లేకుండా పూర్తి చేశామని చంద్రబాబు వెల్లడించారు.

**నాదీ, మిత్రుడు పవన్ కళ్యాణ్ ఆలోచన ఒక్కటే :**

ప్రజలకు న్యాయం చేయాలి, రాష్ట్ర పున:నిర్మాణం జరగాలన్నదే మా ఆలోచన అని మాకు ఈ ద్యాస దప్పా వేరే ద్యాసే లేదని ప్రజల భవిష్యత్తే మాకు ముఖ్యమని, నాది మిత్రుడు పవన్ కళ్యాణ్ ఆలోచన ఇదేనని, రాష్ట్ర ముఖ్యమంత్రి వెల్లడించారు. రాష్ట్రానికి మంచి చేయాలని, మా సంకల్పానికి కేంద్ర ప్రభుత్వం సహకరిస్తోందని, ప్రధాని నరేంద్ర మోదీ అన్ని విధాలుగా అండగా ఉంటున్నారని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా మ ఊడు పార్టీల కార్యకర్తలు, నేతలకు ఒకే మాట చెబుతున్నా, మీ రంతా కాలర్ ఎగరేసుకుని తిరిగేలా పాలన అందిస్తున్నాం, హామీలు నెరవేరుస్తున్నాం అని సీఎం చంద్రబాబు వెల్లడించారు. మనం పెత్తందార్లం కాదు, ప్రజల భవిష్యత్తుకోసం పని చేసే వారమని, అహంకారం, అవినీతి, అలసత్వం, అసంతృప్తి అనేది మన దరికి రానివ్వద్దని, ఏ పొరపాటు చేయవద్దని సీఎం చంద్రబాబు కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. దేవుడు ఇచ్చిన శక్తి మేరకు పేదరికం లేని సమాజం కోసం శ్రమిస్తానని ఆయన వివరించారు. రాయలసీమలో ఫ్యాక్షన్ ఇజాన్ని అంతం చేసి సాగు నీరు తెచ్చిన ఘనత మనదేనని సీఎం వెల్లడించారు. సీమ ప్రజల జీవితాలను మార్చేందుకు సాగునీటి ప్రాజెక్టులను ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారన్నారు. డ్రిప్ ఇరిగేషన్, సాగునీటి ప్రాజెక్టులతో ఎంతో అభివృద్ధి చేశామని, సీమ కరువును శాశ్వతంగా దూరం చేస్తామని రోడ్లు, ఎయిర్‌పోర్టులు, రైల్వే లైన్లు, పరిశ్రమలు, హార్టికల్చర్ సాగుతో రతనాల సీమ అవుతుందని, ఎరువు అడ్డు వచ్చినా సీమ అభివృద్ధి ఆగదని ఇది నా భరోసా అంటూ సీఎం చంద్రబాబునాయుడు ఆవేశంగా మాట్లాడారు. సభ ప్రారంభంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, సూపర్‌సిక్స్ పథకాల జెండాలతో వేదికపై తిరగాడుతూ అభివాదం చేశారు. ఈ సభలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జిల్లా మంత్రి పయ్యావుల కేశవ్ సభకు అధ్యక్షత వహించారు.



సభలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

## రాష్ట్ర అభివృద్ధి కోసమే సూపర్ సిక్స్ పథకాలు

**- ఆర్థిక ఇబ్బందులను అధిగమించి పథకాల అమలు చేస్తున్నాం : డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్**

**అనంతపురం వైద్యం సెప్టెంబరు 10 ప్రభాతవార్త**

రాష్ట్ర అభివృద్ధి కోసమే సూపర్ సిక్స్ పథకాలను రూపొందించి ఆర్థిక ఇబ్బందులను అధిగమించి పథకాలను అమలు చేస్తున్నామని రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు బుధవారం అనంతపురం నగరంలోని బైపాస్ వద్ద ఉన్న జిఎంఆర్ గ్రౌండ్స్ లో ఏర్పాటుచేసిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తో కలసి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమకు ఎప్పుడూ ఒకటే సీజన్ అది కరవు సీజన్ అని దానిని రూపుమాపే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని పేర్కొన్నారు. రాయలసీమ ప్రాంతానికి చెందిన యువత ఉద్యోగ అన్వేషణ నిమిత్తం ఇతర రాష్ట్రాలకు వలస వెళుతున్న దౌర్భాగ్య పరిస్థితుల నుండి బయటపడాలని దృఢ సంకల్పంతో సీఎం చంద్రబాబు నాయుడు చొరవ తీసుకొని రాయలసీమ ప్రాంతంలో పారిశ్రామికరణ జరిగే లాగా ప్రణాళికల రూపొందిస్తున్నామని తెలిపారు. పార్టీలు వేరైనా, ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని సూపర్ సిక్స్ హామీలతో గత ఎన్నికల్లో ఘన విజయం సాధించాం. ప్రభుత్వం రాష్ట్రంలో ప్రతీ వ్యక్తికీ 25 లక్షల ఆరోగ్య భీమా అందించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని దీనిని ప్రతిపక్షాలు ప్రజలకు తప్పుగా చూపుతోందని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 4 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించామని, అలాగే1005 కోట్లతో పీఎం జన్ మన్ పథకం ద్వారా 625 గిరిజన గ్రామాలను అనుసంధానించి రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని పేర్కొన్నారు. ఇక ఏజెన్సీ ప్రాంతాల్లో డోలీ మోతలు ఉండవని హామీ ఇస్తున్నాం అని ప్రకటించారు. రాష్ట్రంలో పచ్చదనం పెంచేందుకు పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామని ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. ప్రజా ప్రయోజనాల కోసం ఐక్యంగా కూటమి పార్టీలు కలిసి కొనసాగుతాయని పునరుద్ఘాటించారు. యువత అత్యుత్సాహం......పవన్ కళ్యాణ్ ప్రసంగం ప్రారంభించడానికి సన్నద్ధం అవుతుండగా జనసేన పార్టీకి చెందిన యువకులు అత్యుత్సాహం ప్రదర్శించి సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బారికేట్ స్తంభాలపై ఎక్కి జెండా ప్రదర్శిస్తుండడం గమనించి సున్నితంగా మందలించారు. సభ కు హాజరైన ప్రతి ఒక్కరూ క్షేమంగా ఇంటికి చేరాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయి

**- ముక్త కంఠంతో తెలిపిన జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు**

**అనంతపురం వైద్యం సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సవిత

స్తూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని అనంతపురం జిల్లాకు చెందిన మంత్రులు ఎమ్మెల్యేలు ముక్తకంఠంతో పేర్కొన్నారు బుధవారం అనంతపురం నగరంలో జరిగిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభకు రాష్ట్రవ్యాప్తంగా కేంద్ర మంత్రులు రాష్ట్ర మంత్రివర్గ సభ్యులు ఎంపీలు ఎమ్మెల్యేలు హాజరయ్యారు ఈ సందర్భంగా అనంతపురంకి చెందిన 14 మంది ఎమ్మెల్యేలు కూటమి ప్రభుత్వం సాధించిన ప్రగతి గురించి వివరించారు అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు విజన్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కార్య దక్షత కలసి రాష్ట్రం అభివృద్ధి బాటలో నడుస్తుందని అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చిత్తశుద్ధితో ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. పెనుగొండ నియోజకవర్గం శాసన సభ్యురాలు బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన పాపాలను కూటమి ప్రభుత్వం సరిదిద్ది అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని సూపర్ సిక్స్ పథకాలను రూపొందించిందని ఈ పథకాల ద్వారా రాష్ట్రంలో ఎక్కువ మంది ప్రజలు లబ్ధి పొందారని అన్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ అమరావతి డబుల్ ఇంజన్ సర్కార్ చెప్పిన విధంగానే ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేస్తోందని, సంక్షేమంతో పాటు అభివృద్ధినీ సమాంతరంగా పరుగులు పెట్టిస్తోందన్నారు. 25 లక్షల వరకూ ఆరోగ్య భీమాను రాష్ట్ర ప్రజలందరికీ ఉచితంగా అందించేందుకు నిర్ణయం తీసుకుంది కూటమి ప్రభుత్వం అన్నారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ దీపం 2 ద్వారా ఉచిత గ్యాస్ సిలెండర్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, పెన్షన్లు, ఉచిత బస్సు ప్రయాణం పథకాలు ఇంటింటా వెలుగులు నింపాయన్నారు. రాయదుర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు కూటమి ప్రభుత్వ 15 నెలల పాలనపై ఎన్డీయే విజయోత్సవ సభను రాయలసీమ గడ్డపై అనంత పురం జిల్లాలో నిర్వహిస్తుండటం గర్వకారణం అని ఇలాంటి శుభసమయంలో 15 నెలల్లోనే 85 శాతం హామీలను అమలు చేసి చూపించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని పేర్కొన్నారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ఒకవైపు అభివృద్ధిని, మరోవైపు సంక్షేమాన్ని సమన్వయంతో నడిపిస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళుతున్న ఏకైక ప్రభుత్వంగా సగర్వంగా చెప్పుకుంటున్నామని, అభివృద్ధిని లక్ష్యంగా, సంక్షేమాన్ని ప్రాణంగా భావిస్తూ, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ఇచ్చిన హామీలను నెరవేర్చి ఈ విజయోత్సవ సభను జరుపుకుంటున్నామున్నారు. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ కూటమీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే గుంతల రోడ్ల మరమ్మత్తులకు రూ.900 కోట్లు విడుదల చేసిందని, కళ్యాణదుర్గం చాలా వెనుక పడిన ప్రాంతమని తమ ప్రాంతంలోని మిగిలిన రోడ్లను అభివృద్ధి చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి విజ్ఞప్తి చేశారు. కళ్యాణదుర్గం రైతుల పాలిట జీవనాడి బీటీపీకి ప్రభుత్వం చొరవ తీసుకుని మరింత నిధులు మంజూరు చేయాలని కోరారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ అనంతపురంలో నిర్వహించడం ఎంతో గర్వకారణమని కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అనంతపురం నగరంలో ప్రధానంగా

మిగతా 3లో...


## ప్రతిపక్ష హోదా లేకున్నా.. అసెంబ్లీకి వెళ్లాలని ప్రజలంతా చెప్పాలి

**- మెడికల్ కాలేజీలపై అసెంబ్లీలో చర్చకు రావాలని సీఎం చంద్రబాబు డిమాండ్**

**- సూపర్‌సిక్స్ విజయోత్సవ వేదికపై నుంచి సీఎం చంద్రబాబు పరోక్షంగా వైఎస్‌జగన్‌పై నిప్పులు చెరిగారు**

**అనంతపురం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త బ్యూరో**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి సవాల్ విసిరారు. మెడికల్ కాలేజీలపై అసెంబ్లీలో చర్చకు రావాలని సీఎం చంద్రబాబునాయుడు వైఎస్.జగన్‌కు, ఆ పార్టీ ఎమ్మెల్యేలను డిమాండ్ చేశారు. మెడికల్ కాలేజీల వ్యవహారంపై వైసిపి అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లిలో బుధవారం ఉదయం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేసిన నేపథ్యంలో అనంతపురం వేదికగా బుధవారం మధ్యాహ్నం సూపర్ సిక్స్–సూపర్‌హిట్ విజయోత్సవ సభ అనంతపురంలో జరిగింది. ఆ సభ వేదికపై నుంచి సీఎం చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వంలో తీసుకునే చర్యలను వివరిస్తూనే వైసిపి పాలన గురించి, పరోక్షంగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గురించి సీఎం చంద్రబాబునాయుడు విమర్శలు గుప్పించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉనికే కోల్పోతోందని, ఫేక్ ప్రచారాలకు, ఫేక్ రాజకీయాలకు దిగుతోందని వైసిపి ఆఫీసులు మూసేసి సోషియల్ మీడియా ద్వారా ప్రచారం చేసుకుంటోందని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సింది ప్రజలని మేం కాదని, మీ రందరూ ఆ నాయకునికి బుద్ధి చెప్పండంటూ జనాన్ని ఉద్దేశించి సీఎం చంద్రబాబు వెల్లడించారు. వైసిపి నేతలకు అసెంబ్లీకి వచ్చి చర్చించే దమ్ము ఉందా అని ఇలాంటి వారు రాజకీయాలకు అవసరమా అని ఆయన ప్రశ్నించారు. వైసిపి వారు అసెంబ్లీకి రాకుండా రప్పా..రప్పా అంటూ రంకెలు వేస్తున్నారని, ఇక్కడ ఉన్నది సిబిఎన్, పవన్‌కళ్యాణ్ అని మీ బెదిరింపులకు భయపడమని సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఒంటిమిట్ట, పులివెందులలో జరిగిన ఉప ఎన్నికల్లో మీ బెండు తీశారని, హింస రాజకీయాలకు పాల్పడితే చూస్తూ ఊరుకోరని ఆయన హెచ్చరించారు. సీఎం తన ప్రసంగంలో వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పేరు ఎత్తకుండా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిపైన, వైసిపి నాయకులపైన విమర్శలు సందించారు. ప్రధానంగా మెడికల్ కాలేజీల వ్యవహారంపై సీఎం చంద్రబాబు అనంతపురం సభ ద్వారా వివరణ ఇచ్చారు. రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు ఉంటే ఒక్కటే పూర్తి అయిందని, గత పాలకులు మెడికల్ కాలేజీలకు పునాదులు వేసి వదిలేశారని, ఆయన ధ్వజమెత్తారు. ఇందులో భాగంగానే కూటమి ప్రభుత్వ హయాంలో మెడికల్ కాలేజీలకు సంబంధించి, పిపిపి విధానాన్ని తీసుకొచ్చామని ఆయన వెల్లడించారు. మెడికల్ కాలేజీలంటే తెలియని ఓ నాయకుడు నేనేదో పొడిచానని మాట్లాడుతున్నాడని సీఎం చంద్రబాబు పరోక్షంగా వైఎస్‌జగన్‌ను ఉద్దేశించి మాట్లాడారు. భూమి ఇస్తే మెడికల్ కాలేజీ అయిపోదు, రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు తెచ్చిన ప్రభుత్వం టిడిపి అని ఆయన చెబుతూ అసెంబ్లీకి వస్తే మెడికల్ కాలేజీల వ్యవహారంలో చర్చించేందుకు సిద్ధమంటూ సీఎం చంద్రబాబునాయుడు వైసిపి అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి సవాల్ విసిరారు.



సభలో మాట్లాడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

**ఎమ్మెల్యేలకు క్లాస్ పీకిన సీఎం చంద్రబాబు :**

సీఎం చంద్రబాబునాయుడు తన ప్రసంగంలో టీడీపీ ఎమ్మెల్యేలకు హెచ్చరికలు చేస్తూ క్లాస్ పీకారు. 47 ఏళ్లుగా నేను రాజకీయాల్లో ఉన్నా.. సీఎంగా నాలుగోసారి పని చేస్తున్నా, నా దృష్టిలో సీఎం అంటే చీఫ్‌మినిస్టర్ కాదు, కామన్ మ్యాన్ అంటూ సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. నేనే కామన్ మ్యాన్..మా ఎమ్మెల్యేలు కూడా కామన్ మ్యాన్‌గా ఉండాలి దర్జాలు పనికి రావు, ఆర్భాటాలు పనికిరావు, ఇష్టాను సారంగా వ్యవహరిస్తే కుదరదు అంటూ సీఎం చంద్రబాబునాయుడు ఓ రకంగా ఎమ్మెల్యేలకు వార్నింగ్ ఇచ్చినట్లు అయింది. కూటమి ప్రభుత్వంలో నేను, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, బిజెపి అధ్యక్షులు మాధవ్ ఓ కమిట్‌మెంట్‌తో ముందుకెళ్తున్నాం, ప్రజా ప్రతినిధులు, అధికారులు, నేతలు ఇలా అందరితోనూ మేము ముగ్గురు మాట్లాడుతున్నాం., ఎన్నికల కంటే మనపరపతి పెరిగిందని, ఇది శాశ్వితంగా ఉండాలని కోరుకుంటున్నట్లు సీఎం చంద్రబాబు అభిప్రాయ పడ్డారు. ఓ ఎమ్మెల్యే తప్పు చేసినా.. కార్యకర్త తప్పు చేసినా అధికారి తప్పు చేసినా.. ప్రభుత్వానికే చెడ్డపేరు వస్తుందని ఆయన తన ప్రసంగంలో ఎమ్మెల్యేలకు హెచ్చరించారు. జెండా మోసిన పార్టీ కార్యకర్తలతోనూ బాగుండాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు కృషి చేసిన టిడిపి, జనసేన, బిజెపి పార్టీలకు చెందిన కార్యకర్తలకు కూడా కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని సీఎం చెబుతూ కింది స్థాయిలో మూడు పార్టీల కార్యకర్తలు సమన్వయం, ఐక్యమత్యంతో ఉండాలని సీఎం చంద్రబాబు సూచనలు చేశారు.

## మండుటెండలో అనంతపురం సూపర్ సిక్స్ విజయోత్సవ సభ గ్రాండ్ సక్సెస్

**- ఫలించిన అనంత నేతల కృషి - ఆకట్టుకున్న చంద్రబాబు ప్రసంగం**

**- అభిమానులను నిరాశపరిచిన పవన్ కళ్యాణ్ ప్రసంగం - మూడు కూటమి పార్టీల బలోపేతానికి ఈ సభ ప్లస్ పాయింట్**

**అనంతపురం, సెప్టెంబరు 10 (ప్రభాతవార్త బ్యూరో)**

భగభగమనే మండుటెండలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి పార్టీలు(టిడిపి, జనసేన, బిజెపి) తొలిసారిగా బుధవారం అశేష జనవాహినితో ఉమ్మడిగా అనంతపురం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభ గ్రాండ్ సక్సెస్ అయింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి రావడంతో సభ అదరహో అనిపించింది. ఒకవైపు మండుటెండలో ఇబ్బంది పడుతూ మరోవైపు తమ నేతల ప్రసంగాన్ని వినేందుకు పార్టీ కార్యకర్తలతో పాటు సామాన్య ప్రజలు ఎంతో ఇక్కట్ల గురయ్యారు. గత వారము, పది రోజుల నుంచి జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు సభ విజయవంతం కోసం , జన సమీకరణ కోసం పడిన ప్రయత్నం ఫలించింది. మంత్రులు పయ్యావుల కేశవ్, అనగాని ప్రసాద్, రాంప్రసాద్ రెడ్డి, గొట్టిపాటి రవికుమార్, నారాయణ తదితర రాష్ట్ర నాయకులు జిల్లాలోని వివిధ నియోజకవర్గాలకు

మిగతా 3లో...

## విజయోత్సవ సభకు భారీ ఎత్తున తరలి వెళ్లిన కూటమి నాయకులు కార్యకర్తలు.



భారీ ఎత్తున తరలి వెళ్తున్న తెలుగు తమ్ముళ్లు.

**రొద్దం. సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**

సీఎం చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బిజెపి అధ్యక్షుడు మాధవ్ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ మహాసభకు రొద్దం మండలం వ్యాప్తంగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆదేశానుసారం మహిళలు యువత కూటమి నాయకులు కార్యకర్తలు తెలుగు తమ్ముళ్లు నందమూరి అభిమానులు 48 బస్సులు ప్రైవేట్ వాహనాల్లో భారీ ఎత్తున ఉమ్మడి జిల్లా అనంతపురంకి బయలుదేరి వెళ్లారు ఈ సందర్భంగా మండల కన్వీనర్ నరహరి కూటమి నాయకులు ఫైవ్ మెన్ కమిటీ సభ్యులు సింగల్ విండో అధ్యక్షులు యువ నాయకులు ఫీల్డ్ అసిస్టెంట్లు డీలర్లు యాని మేటర్లు పంచాయతీ కన్వీనర్లు క్లస్టర్ ఇన్చార్జిలు బూత్ కన్వీనర్లు వివిధ అనుబంధ సంఘాల సభ్యులు రెండు రోజులుగా మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఒక్కరిని కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగింది తద్వారా బుధవారం ఉదయం నుండే మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో పార్టీ కండువాలు కప్పుకుని వారి వారి గ్రామాల కేటాయించిన వాహనాల్లో పెద్ద ఎత్తున తరలి వెళ్లారు కొన్ని గ్రామాల్లో అధిక సంఖ్యలో తరలిరావడంతో వాహనాలు సరిపడకపోవడంతో బస్సులో నిల్చోని కార్యక్రమానికి రావడం జరిగింది వచ్చిన వారందరికీ కియా ఎదుట ఉన్న మంత్రి సవిత పెట్రోల్ బంకు ఆవరణంలో భోజన సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావడం ఇదే మొదటిసారి అని తెదేపా జనసేన బిజెపి పార్టీ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని చిత్తశుద్ధి జవాబు దారి తనం బాధ్యత కలిగిన ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు హామీలు విజయవంతం కావడంతో ఎంతో ఉత్సాహంగా తరలివచ్చారని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో చిన్నప్పయ్య చంద్రమోళి రొద్దం నరసింహులు వెంకట్రామిరెడ్డి టైలర్ ఆంజనేయులు యు నరసింహులు మారెప్ప అశ్వత్ నారాయణ వీరాంజనేయులు రామచంద్ర తిరుపాల్ నాయుడు వి చంద్రశేఖర్ ఈసీ హరీష్ ఈ పవన్ కుమార్ శ్రీనాథ్ చౌదరి అరుణ్ కుమార్ రెడ్డి చిన్నమంతురు పవన్ మహబూబ్ బాషా సర్పంచ్లు మంజు జనార్ధన్ నాగరాజు మంజు డీలర్లు సిద్దన్న ఉమాశంకర్ ఆదిశేషు గంగాధర్ చంద్రమోళి బాబు కే చంద్రశేఖర్ రుద్ర ప్రసాద్ నరసింహమూర్తి సురేష్ కే హరి బిజెపి నాయకులు వేణుగోపాల్ పవన్ టి రవికుమార్ మహదేవన్ తిప్పేస్వామి రాజా రామాంజనేయులు తదితరులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## మద్యం మత్తులో యువకుడు నడిరోడ్డులో బీభత్సం

**మడకశిర టౌన్ సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**



మద్యం మత్తులో హల్‌చల్ చేస్తున్న యువకుడు

మడకశిర పట్టణంలో ఊరు మారమ్మ దేవాలయం సమీపంలో నీ వీధిలో మద్యం మత్తులో ఓ యువకుడు పగిలిన బీరు బాటిల్ గాజు ముక్కను చేతుల్లో పట్టుకొని రెండు గంటల పాటు హల్చల్ చేస్తూ ప్రజలకు భయాందోళనకు గురి చేశాడు. ఆ వీధిలో నుండి బాటసారులతో రద్దీగా ఉండే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సమీపంలోని ప్రధాన రహదారి రోడ్డులో వెళ్లే బాటసారులకు మద్యం మత్తులో ఆ యువకుడు ప్రజలకు భయాందోళనకు గురి చేస్తూ మద్యం మత్తులో హల్చల్ చేస్తూ ప్రవర్తిస్తూ వచ్చాడు. ప్రజలకు, వ్యాపారులు, స్థానికులు భయాందోళన చెందుతున్నారు. బుధవారం రాత్రి స్థానిక కోటవీధి, అమరాపురం బస్టాండ్, తదితర వీధిలలో ఆ యువకుడు మద్యం మత్తులో గాజు ముక్కను చేతిలో పట్టుకొని దాదాపు మూడు గంటల పాటు ప్రధాన రహదారులలో హల్చల్ కొనసాగించాడు. ఈ యువకుడు మద్యం మత్తులు ఎవరిని ఏ ఆపద కలిగిస్తాడు అని పట్టణ ప్రజలు భయాందోళన చెందుతున్నారు. స్థానికులు అడ్డుకునే ప్రయత్నం చేసినా, మద్యం మత్తులో వెనక్కి తగ్గకుండా ప్రధాన రహదారులలో హల్చల్ చేశాడు. ఇప్పటికైనా పోలీసు అధికారులు స్పందించి మద్యం, తదితర మత్తుకు బలవుతున్న యువకులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని పట్టణ ప్రజలు కోరారు. మద్యం మత్తులో హల్సల్ చేస్తున్న యువకుడిపై పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరారు.

## సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభకు తరలిన కూటమి నాయకులు



సీఎం సభకు తరలి వెళ్లిన కూటమి నాయకుల దృశ్యం

**అమరాపురం సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా కేంద్రములో రాష్ట్ర ముఖ్యమంత్రి నవ్యంధ్రప్రదేశ్ సృష్టకర్త నారా చంద్రబాబు నాయుడు, జనసేనాని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ లసమక్షంలోబుధవారం జరిగిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ బహిరంగ సభ కు అమరాపురం మండలం నుండి కూటమి నాయకులు మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లో భారీ సంఖ్యలో ప్రత్యేక వాహనాల్లో తరలి వెళ్లారు. టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, సహకార సంఘం అధ్యక్షుడు గణేష్ మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, శివరుద్రప్ప, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి నాగరాజు ,ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్, మారుతి ప్రసాద్, సహకార సంఘం డైరెక్టర్లు దాదాపీర్, జనసేన నాయకుడు ధనుంజయ, గొల్లమారనపల్లి రామచంద్రప్ప, శివకుమార్ యాదవ్, సురేష్ యాదవ్, డీలర్ తిప్పేస్వామి, స్టూడియో హనుమంతు ,తిప్పజ్జ, తమ్మరాయప్ప,దయానంద్,క్లస్టర్ కన్వీనర్లు నవీన్ కుమార్, కృష్ణమూర్తి, క్లస్టర్ కో కన్వీనర్లు మంజు తారక్ ,చన్నప్ప, మార్కెట్ యాడ్ డైరెక్టర్లు విరుపాక్ష ,చంద్రశేఖర్ గుప్తా, జడ్పిటిసి పి ఆర్ నరసింహమూర్తి,పాండు,యంజారప్ప,పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు రఘు , సర్పంచ్ లోకేష్, శివరం చిక్కన్న, ప్రభాకర్, డీలర్ రమేష్, రామన్న, గోవిందప్ప, పంచాయతీ కన్వీనర్ నాగరాజు హల్కూర్ పంచాయతీ కన్వీనర్ ఆనంద్ మాజీ సర్పంచ్ ప్రకాష్ మాజీ డీలర్ శ్రీనివాస్ నియోజకవర్గ తెలుగుయువత ప్రధాన కార్యదర్శి నాగరాజు, పులికుంట నాగరాజు. రాజు తదితరులతో పాటు తెలుగుదేశం జనసేన బిజెపి కార్యకర్తలు నాయకులతో పాటు మహిళలు అత్యధిక సంఖ్యలో సభకు తరలి వెళ్లారు.

## 12న మండల సర్వసభ్య సమావేశం

**రామగిరి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**

రామగిరి మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జ్ ఎంపిడిఓ బాలకృష్ణుడు, ఎంపిపి కర్రెన్న బుధవారం సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో ఉదయం 11 గంటలకు రామగిరి ఎంపిడిఓ కార్యాలయంలో ఉంటుందన్నారు. ఈ సమావేశానికి ఎంపిటిసిలు, సర్పంచులు, అన్నిశాఖల అధికారులు తప్పక హాజరుకావాలని వారు కోరారు. అధికారులు వారివారి అభివృద్ధి ప్రగతి నివేదికలతో రావాలన్నారు.

## సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభకు తరలిన టిడిపి శ్రేణులు



విజయోత్సవసభకు తరలివెళుతున్న టిడిపి శ్రేణులు

**లేపాక్షి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన లేపాక్షితో పాటు అన్ని గ్రామ పంచాయతీల నుండి అనంతపురంలో బుధవారం నిర్వహించిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. మండల టిడిపి కన్వీనర్ అభిలాష్, కోఆర్డినేటర్ జయప్ప, మాజీ ఎంపిపి ఆనంద్‌కుమార్‌ల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అనంతపురంకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో ఎన్నికల సందర్భంగా ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను దిగ్విజయంగా అమలు చేయడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో నిర్వహించిన విజయోత్సవ సభకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లతో పాటు ఎన్డీఏ కూటమి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఎంఎల్‌సిలు హాజరయ్యారు. ఈ విజయోత్సవసభకు సూర్యప్రకాష్, జనసేన మండల బాలాజీ, శివ, విశ్వనాథ్, డైరీ శ్రీరామప్ప, గోవిందు, డిష్ మంజు, నాగరాజు, అంగడి అంజి, రమేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న డిప్యూటీ డిఎంహెచ్‌ఓ

**లేపాక్షి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన లేపాక్షిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా ఉపవైద్యాధికారి మంజువాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిహెచ్‌సిలో అమలవుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిపై చర్చించారు. అనంతరం రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. వర్షాకాలంలో అంటూ వ్యాధులపై తగిన చర్యలు తీసుకోవాలని వైద్యాధికారి రాజ్‌కుమార్‌ను ఆదేశించారు. అదేవిధంగా గర్భవతుల వివరాలను వారికి అందచేస్తున్న వైద్యసేవలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ సీతాలక్ష్మి, ఎంపిహెచ్‌ఈఓ సుబ్రహ్మణ్యం, పిహెచ్‌ఎన్ భాగ్యలక్ష్మి, ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## పిహెచ్‌సిని తనిఖీ చేసిన డిప్యూటీ డిఎంహెచ్‌ఓ



వైద్యసిబ్బందితో సమీక్షిస్తున్న డిప్యూటి డిఎంహెచ్‌ఓ

**చిలమత్తూరు, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**

చిలమత్తూరు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి మంజువాణి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లావణ్య, ఇతర వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలతో కలిసి కేంద్రంలోని ఆరోగ్య సేవల పనితీరును సమీక్షించారు. అనంతరం రికార్డులు పరిశీలించారు. అలాగే గర్భవతుల నమోదు, ఆరోగ్య పర్యవేక్షణ, శిశువులకు టీకాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు వ్యాపించే దృష్ట్యా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. డెంగీ, మలేరియా వంటి వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో నీటి నిల్వలు లేకుండా శుభ్రత పాటించాలని ఆదేశించారు. ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. సిబ్బంది మరింత కట్టుదిట్టంగా పని చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆమె స్పష్టం చేశారు.

## సూపర్‌హిట్ సభకు భారీగా తరలివెళ్లిన అభిమానులు



సూపర్‌సిక్స్ సూపర్ హిట్ సభకు తరలివెళ్తున్న కానగులకుంట వాసులు

**రామగిరి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**

అనంతపురంలో బుధవారం జరిగిన సూపర్‌సిక్స్-సూపర్‌హిట్ బహిరంగ సభకు మండలం నుంచి టిడిపి అభిమానులు, కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలివెళ్లారు. ముఖ్యమంత్రి చంద్రబాబుబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ రావడంతో అభిమానులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. మండలానికి దాదాపు 63 బస్సులతోపాటు పలు ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేయగా అన్ని వాహనాలలో అభిమానులు కిక్కిరిసిగా వెళ్లారు. వీరందరికి ఎన్‌ఎస్‌గేటులో బోజన వసతిని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాలను నీటి ఏర్పాటు చేశారు. మహిళలు ఆనందోత్సవాల మధ్యతరలివెళ్లారు.

## సూపర్ సిక్స్ సభకు తరలిన జనం

**జడ్పిటిసి ఆధ్వర్యంలో సూపర్‌సిక్స్ 22 బస్సుల్లో జనం**



సూపర్‌సిక్స్‌కు వెళ్తున్న జనం

**అగళి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**

ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు సూపర్‌సిక్స్ సభకు తరలి వెళ్లారు. అనంతపురంలో జరిగిన సూఐపర్‌సిక్స్ సభకు 22 బస్సుల్లో జనం తరలి వెళ్లారు. మండల వ్యాప్తంగా ఎంతో ఉత్సాహంగా తెలుగుదేశం, జనసేన, బిజెపి కార్యకర్తలు సభకు తరలి వెళ్లారు. బస్సులతోపాటు కార్లలో కూడా నాయకులు సభకు వచ్చారు. సభకు వచ్చిన కార్యకర్తలకు భోజనంతోపాటు, నీటి వసతిని ఏర్పాటు చేశారు.

## కల్తీ రహిత ఆంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దండి



ఉప ముఖ్యమంత్రికి వినతి పత్రం అందిస్తున్న సురేష్

**పుట్టపర్తి రూరల్ సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**

ఆంధ్ర రాష్ట్రాన్ని కల్తీ రహిత ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్ విన్నవించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లా కేంద్రంలో ఆహార పరిశోధన కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. బుధవారం స్థానిక శ్రీ సత్యసాయి విమాన ఆశ్రమం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి వినతి పత్రం అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా కల్తీ ఆహారం వల్ల ప్రతినిత్యం చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు ఎంతోమంది మృత్యువాత పడుతున్నారని. రాష్ట్రవ్యాప్తంగా కల్తీ ఆహారం , కల్తీ తిను బండారాలు నివారించాలంటే ప్రతి జిల్లా నందు ఒక ఆహార పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఈ ఆహార పరిశోధన కేంద్రాలు ఏర్పాటు చేయడంవల్ల ఏదైనా ఆహారం తిని ప్రజలు మరియు పిల్లలు అనారోగ్య పాలిట పడినప్పుడు వారికి వైద్య సేవలు అందించడానికి వారు తిన్న ఆహారంలో ఎటువంటి కల్తీ ఆహారం తిన్నారో తెలుసుకోవడానికి ఈ పరిశోధన కేంద్రాలు ఉపయోగపడతాయని తెలిపారు. ప్రతినిత్యము వేలమంది కల్తీ ఆహారము ఉన్న తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నందున ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ లు చాలా అవసరమని కోరినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి హోటల్స్ రెస్టారెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో సైతం టెస్టింగ్ సాల్ట్ వివిధ రకాల రంగులు రసాయనాలతో ఆహార పదార్థాలు తయారు చేయడం వల్ల చిన్న పిల్లలు చిన్న వయసులోనే రకరకాల జబ్బులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి జిల్లాకు ఒక ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ ఏర్పాటు చేయడం వల్ల కల్తీలను నివారించేందుకు అవకాశం ఉంటుందని అందువల్ల ఆంధ్రప్రదేశ్లో కల్తీ రహిత ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ఉప ముఖ్యమంత్రి కోరినట్లు తెలిపారు. ఉపముఖ్యమంత్రి స్పందిస్తూ ఆహార పరిశోధన కేంద్రాల ఏర్పాటు అంశాన్ని పరిశీలిస్తామని తెలిపారన్నారు.

## ఘనంగా గురుపూజోత్సవం



అధ్యాపకులను సన్మానిస్తున్న దృశ్యం

**గుడిబండ సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతి బా పూలే బాలికల కళాశాలలో ఘనంగా గురు పూజోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రసాద్ మాట్లాడుతూ ఆధునిక సమాజంలో ఉపాధ్యాయ వృత్తి అవశ్యకతను వివరించారు. అలాగే సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన జీవిత చరిత్ర ను విద్యార్థులకు వివరించారు. తదనంతరం అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తాగునీటి బోర్ల కేబుల్ వైర్లు చోరీ

**గుడిబండ సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**



చోరీ జరిగిన బోరును చూపిస్తున్న సర్పంచ్

మండలం పరిధిలోని కరికెర, దాసరపల్లి, హిరేతుర్పి గొల్లహట్టి, రాళ్లపల్లి, మైనగానిపల్లి, కల్లురొప్పం గ్రామాలలో తాగునీటి బోర్లుకు సంబంధించిన కేబుల్ వైర్లను గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారని సర్పంచ్ లక్ష్మీనారాయణ, శివన్న తెలిపారు. ఈ క్రమంలో తాగునీటి కోసం ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత కొంతకాలంగా గ్రామాల్లోని తాగునీటి బోర్లు, రైతుల బోర్ల వద్ద చోరీలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## నానో యూరియాతో మంచి ఫలితాలు



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఓ

**అగళి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**

మండల పరిదిలోని ఇనగలూరు, అల్లికెర గ్రామాల్లో పొలం పిలుస్తోంది అనే కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారి నాగరాజు రైతు సేవా కేంద్రాల రైతలతో నిర్వహించారు. నానో యూరియా వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు. నానో యూరియా వాడకం వల్ల రైతులు అధిక దిగుబడి సాధించ వచ్చని తెలిపారు. నానో యూరియా తోపాటు నానో డిఎపిని కూడా వాడాలన్నారు.

## 25లోపు ఈ పంట నమోదు చేసుకోవాలి

**-రైతులను కోరిన...మండల వ్యవసాయాధికారి శంకరనాయక్**



ఈ క్రాప్ నమోదులో వ్యవసాయాధికారులు

**గోరంట్ల, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**

మండలంలో రైతులందరూ తప్పకుండా ఈ పంట నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి శంకర్‌నాయక్ తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా మండలంలోని రైతులు ఎటువంటి పంటలు వేసినా, వేయకపోయినా, బీడు భూములైనా తప్పకుండా రైతు సేవా కేంద్రాల్లో సిబ్బందికి తెలియచేసి మీ పొలాల్లో వున్న పంటలకు తప్పకుండా ఈ పంట నమోదు చేయించుకోవాలన్నారు. అందుకుగాను ఈ నెల 25వ తేదీ చివరి తేదీగా నిర్ణయించడం జరిగిందని, కావునా రైతులు ఈ పంట నమోదును తప్పకుండా చేయించుకోవాలన్నారు. అలాగే విలేజ్ రెవెన్యూ ఆఫీసర్, అగ్రికల్చర్ అసిస్టెంట్‌ను కలిసి తప్పకుండా ఈ పంట నమోదు చేయించుకోవాలని ఆయన రైతులను కోరారు.

## మేము సైతం అంటూ అనంతకు... 100 బస్సుల్లో కూటమి సైన్యం

**-నియోజకవర్గ అబ్జర్వర్ నరసింహారావు, కన్వీనర్ బాలకృష్ణచౌదరి ఆధ్వర్యంలో వేల మంది పయనం**



బస్సులను ప్రారంభించి, మాట్లాడుతున్న అబ్జర్వర్ నరసింహారావు

**గోరంట్ల, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**

అనంతపురం పట్టణ నడిబొడ్డున కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ భారీ బహిరంగసభకు గోరంట్ల మండలం నుండి 100 బస్సుల్లో పార్టీ శ్రేణులు, ప్రజలు భారీ ఎత్తున తరలి వెళ్లారు. పెనుకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అబ్జర్వర్ నరసింహారావు, మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. గోరంట్ల మండలంలోని 20 పంచాయతీల నుండి మంత్రి సవితమ్మ, పార్టీ పిలుపు మేరకు దాదాపు 100 బస్సుల్లో వేలాది మంది కూటమి శ్రేణులు అనంతపురంకు తరలివెళ్లారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నియోజకవర్గ అబ్జర్వర్ నరసింహారావు, కన్వీనర్ బాలకృష్ణచౌదరి, సోమశేఖర్, పులేరు నరేష్, నిమ్మల శ్రీధర్, సుబ్బారెడ్డి, జనసేన మండల అధ్యక్షులు సంతోష్, బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మినారాయణ తదితరుల ఆధ్వర్యంలో పండుగ వాతావరణంలో బస్సులు బయలుదేరి వెళ్లాయి. మంత్రి సవితమ్మ నాయకత్వం వర్థిల్లాలి, తెలుగుదేశం పార్టీ జిందాబాద్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా అబ్జర్వర్ నరసింహారావు మాట్లాడుతూ కూటమి పాలనకు రాష్ట్ర ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అందుకు నిదర్శనమే ఈ జన సందోహం అని పేర్కొన్నారు. ప్రతి నిరుపేదకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని కూటమిపాలనకు ప్రజలు ఓ ప్రభంజనంలా అండగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తిరుపాల్, సింగిల్ విండో అధ్యక్షులు చంద్ర, రవిమోహన్, గోపాల్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, పాయల రమణ, మాజీ ఎంపిపి నిమ్మల విద్యాధరణి, మాజీ సర్పంచు నిమ్మల చంద్రశేఖర్, పసుపులేటి శ్రీనివాసులు, సర్పంచు నరసింహమూర్తి, అజంతుల్లా, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి సైన్యంతో...అనంతకు నిమ్మల శ్రీధర్



బిజెపి మండల అధ్యక్షునితో పాటు నిమ్మల శ్రీధర్

**గోరంట్ల, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**

రాష్ట్రంలో మొదటిసారిగా మునుపెన్నడూ లేనివిధంగా అనంతపురం పట్టణంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహిస్తున్న సూపర్ సిక్స్ సూపర్ హిట్ భారీ బహిరంగసభకు గోరంట్ల నుండి తెలుగుదేశం పార్టీ శ్రేణులతో పార్టీ సీనియర్ నాయకులు నిమ్మల శ్రీధర్, బిజెపి మండల అధ్యక్షుడు బోయ లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనాల్లో బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రవీంద్రనాయక్, దేవాంగం శ్రీనివాసులు, కురుబ మహేంద్ర, మామిడికాయల హరి, సుబహన్, ప్రకాష్, డీలర్ రమేష్ తరలివెళ్లారు.

## సీనియర్ వైసీపి నేత మృతి

**బ్రహ్మ సముద్రం సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**



చన్న మల్లప్ప మృతదేహాన్ని నివాళులర్పిస్తున్న దృశ్యం

బ్రహ్మ సముద్రం మండల పరిధిలోని కొనాపురం గ్రామము నందు వైసిపి నాయకుడు కురుబ చనమల్లప్ప 59 అనారోగ్యం తో మృతి చెందగా విషయం తెలిసికొన్న ఎంపిపి కంభం చంద్రశేఖర్ రెడ్డి కొనాపురం వెళ్ళి చనమల్లప్ప పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు వారికుటుంబ సభ్యులకు తమ సానుభూతి వ్యక్తం చేస్తూ వైసిపి పార్టీ మీకు ఎల్లవేళల అండగా ఉంటుందని తెలియ చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీ పి కంభం చంద్రశేఖర్ రెడ్డి . వై స్ ఎంపీ పి వెంకటేష్ నాయక్ వైసిపినేతలు వెంకటేశులు, తిప్పారెడ్డి, మంజునాథ్, వెంకీ పాల్గొన్నారు.

## జెడిఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా



ధర్నా నిర్వహిస్తున్న జెడిఎస్ నాయకులు

**పావగడ, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**

పావగడ మున్సిపాలిటీ పరిధిలోని 23 వార్డులలో మూలభూత సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ బుధవారం జెడిఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు పావగడ పాత ఊరులో పది రోజులైనా నీటిని వదలరని ప్రజలు నీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. వారానికి రెండుసార్లు నీటిని వదలాలని డిమాండ్ చేశారు ఆప్ బండ, కనుమాన్ చెరువులలో బండ పైన ఇల్లు కట్టుకొని జీవనం సాగిస్తున్నారని అక్కడ నివసిస్తున్న ప్రజలకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు నాగలకట్ట నుంచి సాయిబాబా గుడి వరకు వీధిలైట్లును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పట్టణంలో కూడా వీధి లైట్లను ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మున్సిపల్ చీఫ్ ఆఫీసర్ జాఫర్ షరీఫ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా జెడిఎస్ పార్టీ తాలూకా అధ్యక్షుడు ఎన్‌ఏ ఈరన్న, మహా ప్రధాన కార్యదర్శి సొగుడు వెంకటేష్, గోవింద బాబు, గడ్డం తిమ్మరాజు, గంగాధర్ నాయుడు, శాంతి మెడికల్ దేవరాజ్, శ్రీ రామ సేన రామాంజి, మనుమహేష్ , ఆప్ బండ గోపాల్, గుట్టహళ్లి మణి, మైనారిటీ నాయకుడు యూనీస్ తదితరులు ఉన్నారు.

## ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

**శ్రీ సత్య సాయి జిల్లా (వైద్యము) సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా నూరవ జయంతి సందర్భంగా చెన్నై శంకర నేత్రాలయ ఆధ్వర్యంలో పుట్టపర్తిలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం సెప్టెంబర్ 12 నుంచి 20 వరకు ఆర్టీసీ డిపో ఎదురుగా ఉన్న శ్రీ సాయి ఆర్కేడ్2లో ఈ శిబిరం కొనసాగనుందని మొబైల్ ఐ సర్జికల్ యూనిట్ ఇన్‌చార్జ్ భానుప్రకాష్ రెడ్డి తెలిపారు. ఈ శిబిరంలో కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి పూర్తి స్థాయి పరీక్షలు నిర్వహించి, కంటి పొర (క్యాటరాక్ట్) లేదా శుక్లం ఉన్నవారికి అక్కడికక్కడే ఉచిత శస్త్రచికిత్సలు చేయనున్నారని ఈ అరుదైన అవకాశాన్ని వినియోగించుకోవాలని భానుప్రకాష్ రెడ్డి సూచించారు.

# ప్రజారోగ్యాల పరిరక్షణకు కృషి చేయండి

## - పరిశుభ్రతను పెంపొందించటమే ప్రభుత్వ లక్ష్యం - జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ యుగంధర్

పామిడి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

పరిశుభ్రతను పెంపొందించి ప్రజారోగ్యాల పరిరక్షణకు కృషి చేయాలని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి యుగంధర్ ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ యుగంధర్ ఎద్దులపల్లి పిహెచ్సిని తనిఖీ చేశారు. పిహెచ్సీలోని రికార్డులను పరిశీలించిన ఆయన పరిసరాల పరిశుభ్రతపై సిబ్బందికి తగు సూచ నలు చేశారు. పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యవం తమైన జీవితా లను గడపవచ్చని తెలిపారు. పరిశుభ్రతను పెంపొందించి ప్రజారో గ్యాలను పరిరక్షించటమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్, డాక్టర్ ఉదయార్క్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పిహెచ్సిలో రికార్డులను పరిశీలిస్తున్న డాక్టర్ యుగంధర్



వాతావరణ మార్పులపై అవగాహణ కల్పిస్తున్న డాక్టర్ తన్మయ్.

**ఖాదర్‌పేట హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్‌లో తనిఖీలు :** మండల పరిదిలోని ఖాదర్‌పేట హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్ నందు బుధవారం స్వస్త టీం సభ్యులు తనిఖీలు చేపట్టారు. స్వస్తి టీం స్టేట్ ప్రోగ్రామ్ మేనేజర్ శివకిషోర్, కమ్యూనికేట్ అసోషియేట్ డాక్టర్ తన్మయ్, ఎద్దులపల్లి పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ వాతావరణ మార్పులు తద్వార ప్రభలు తున్న రోగాలపై అవగాహణ కల్పించారు. అనంతరం గ్రామస్థులతో సమావేశమై ఈ ప్రోగ్రామ్ గురించి వివరిస్తూ వారి అనుమానాలను నివృత్తి చేశారు. ఈకార్యక్రమంలో ఎద్దులపల్లి పిహెచ్సి సూపర్‌వై జర్లు, ఎంఎల్‌హెచ్‌పిఎస్‌లు, ఏఎన్ఎం లు తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభకు తరలి వెల్లిన తెలుగు తమ్ముళ్ళు

బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆధ్వర్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో కూటమి ప్రభుత్వం ఏర్పాటుచేసిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభకు బుధవారం బుక్కరాయసముద్రం మండలం నుండి వేలాది మంది తెలుగు తమ్ములు సమావేశాలకు వెళ్ళారు.ఒక బుక్కరాయసముద్రం మండలానికి 105 ఆర్‌టీసీబస్సులను ఏర్పాటు చేశారు.మండల వ్యాప్తంగా 6వేల మందికి పసుపుల శ్రీరామిరెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదానంతోపాటు వాటర్ బాటిల్స్‌ను అందజేశారు. బుక్కరా యసముద్రం మండల కేంద్రంలో టిడిపి నాయ కులు మండల కన్వీనర్ అశోకుమార్,సింగిల్ విండో అధ్యక్షులు కేశన్న,మాజీ సర్పంచులు ఎస్.నారా యణస్వామి ,లక్ష్మినా రాయణ,ఆధ్వర్యంలో మండల కేంద్రంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.వివిద గ్రామాలనుండి వస్తున్న బస్సులను నిలిపి అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు.అనంతరం బుక్కరాయసముద్రం నుండి వందలాది మంది తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు సమావేశానికి వెళ్ళారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సునీత, టిడిపి నాయకులు పొడరాళ్ళ రవీంద్ర, ఓబులపతి, నారాయణ స్వామి,బాలు,అన్నేరి కిరణ్, అన్నేరి నారాయణ స్వామి, తోపాటు పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితిరులు పాల్గొన్నారు.



సమావేశానికి తరలివెల్తున్న టిడిపి నాయకులు,



అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న పసుపుల శ్రీరామిరెడ్డి

# దూసుకెళ్తున్న మధ్యప్రదేశ్ జట్టు సెంచరీలు సాధించిన హర్షిత్ దుభే,రక్షన్

అనంతపురం సిటీ,సెప్టెంబరు 10.ప్రభాతవార్త.

అనంతపురం ఆర్డీటీ క్రీడా మైదానంలో జరుగుతున్న ఏసిఏ అండర్ 19 క్రికెట్ టోర్నీలో మధ్యప్రదేశ్ జట్టు వరుసగా 4వ విజయాన్ని అందుకుని దూసుకువెళ్తోంది .ఆర్సిజీ గ్రౌండ్ లో ఏసిఏ ప్రెసిడెంట్ మధ్యప్రదేశ్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో టాస్ గెలిచిన మధ్యప్రదేశ్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుని 50 ఓవర్లలో 282/7 పరుగులు సాధించింది.జట్టులో హర్షిత్ దుబె 136 పరుగులు 133 బాల్స్‌లలో 6 సిక్స్‌లు 4 ఫోర్ లతో చలరేగారు. అనంతరం బ్యాటింగ్ చేసిన ఏసిఏ ప్రెసిడెంట్ జట్టు 24.3 ఓవర్లలో 154/10లకే ఆలౌట్ కావడంతో మధ్యప్రదేశ్ జట్టు భారీ విజయాన్ని స్వంతం చేసుకుంది.అదే విధంగా ఏసిజీ గ్రౌండ్ లో ఏసిఏ కార్యదర్శి బరోడా జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో ఏసిఏ కార్యదర్శి జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుని 49.4 ఓవర్లలో 252/9 పరుగులు సాదించించి.జట్టులో రక్షన్ 123 బంతులలో 147 పరుగులను 11 ఫోర్ లు,8 సిక్స్ లతో రాణించారు. అనంతరం బ్యాటింగ్ చేసిన బరోడా జట్టు 47.3 ఓవర్లలో 255/4 చేసి 6 వికెట్ల తేడాతో విజయం సాదించింది.గురువారం ఏసిఏ కార్యదర్శి, మధ్యప్రదేశ్ జట్ల మధ్య ఏసిజీ గ్రౌండ్ లోను,ఏసిఏ ప్రెసిడెంట్, బరోడా జట్ల మధ్య ఆర్సిజీ గ్రౌండ్ లలో చివరి మ్యాచ్‌లు జరగనున్నట్లు ఏడిసిఏ కార్యదర్శి భీమలింగారెడ్డి పేర్కొన్నారు.



.సెంచరీ చేసిన హర్షిత్ దుభే



.సెంచరీ చేసిన రక్షన్

# దివ్యాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో దివ్యాంగుల జంటకి పెళ్లి

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

కూడేరు (మండలం) కొర్రకోడు గ్రామానికి చెందిన అల్లావుద్దీన్, అనే దివ్యాంగునికి నార్పల (మండలం) వెంకటాం పల్లి గ్రామానికి చెందిన ఈశ్వరమ్మ అనే దివ్యాంగురాలితో కలసి బుధవారం కురుగుంట గ్రామంలో దివ్యాంగుల అసోసియేషన్ సమక్షంలో అంగరంగ వైభవంగా వివాహం జరిపించారు. ఇరు కుటుంబాల పెద్దలతో కలసి మాట్లా డి వారి ఇష్టపూర్వకంగా వివాహం జరిపించారు. అందరి సమక్షంలో వరుడు అల్లాద్దీన్ నివాసం దగ్గర ముస్లిం పెద్దల సంప్రదాయం ప్రకారం 11 గంటల సమయంలో వివాహం జరిపించారు. ఈ కార్యక్రమానికి ఏపీ దివ్యాం గుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు షఫి, జిల్లా అధ్యక్షుడు సాకే ఆంజనేయులు, మహిళా అధ్యక్షురాలు వడ్డే లక్ష్మిదేవి, ఉమ్మడి జిల్లాల కోఆర్డినేటర్ హరినాథ్ రెడ్డితో పాటు కమిటీ మెంబర్లు నామాల ఈశ్వర్, నాగభూషణ, సర్పునిషా, షేక్షావలి, రామాంజ నేయులు, వికలాంగుల సహాయ కుడు సుధాకర్ ఇతర దివ్యాం గులు, మీరు కుటుంబ సభ్యులతో కలిసి పెళ్లి వేడుకలు నిర్వహించారు.



వివాహం జరిపిస్తున్న పెద్దలు

# బుక్కరాయసముద్రం మండల ఏపిటిఎఫ్ నూతన కార్యవర్గం ఎంపిక

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

ఉపాధ్యాయ భవనంలో సర్వసభ్య సమావేశంలో బుక్కరాయసముద్రం మండలం ఏపీటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా తిప్పేస్వామి, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కొత్త కమిటికి ముందుగా బుక్కరాయసముద్రం మండల శాఖ తరపున శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ కార్యక్రమానికి వచ్చిన జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేశులు, ప్రధాన కార్యదర్శి సిరాజుద్దీన్, పూర్వ రాష్ట్ర కార్యదర్శి నరసింహులు, జిల్లా కార్యదర్శి సుభద్ర, నరేష్, జిల్లా ఆడిట్ కన్వీనర్ వన్నప్ప, రాష్ట్ర కౌన్సిలర్ సర్దార్ వలి, రమణ, అంజలి, జిల్లా ప్రత్యే క ఆహ్వానితులు చిదంబర రెడ్డి, గౌరవాధ్యక్షులు రాజప్ప, శివయ్య, సీనియర్ నాయకులు బాలముద్దన్న, కృష్ణమూర్తి, ఓబిరెడ్డి, నాగేంద్ర ప్రసాద్, సుంకన్న, రంగా నాయుడు, కోటేశ్వర రాజు, హరి నాయక్, సూర్య నారాయణ, రామాంజ నేయులు, ఈశ్వరయ్య, పవన్ కుమార్, నాగరాజు, సరస్వతి, వివిధ మండలాల నుంచి వచ్చిన అధ్య క్ష ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యాయులు నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు.




ఎంపికైన వారిని సన్మానిస్తున్న దృశ్యం

## టిఎన్‌టియుసి నేత రఘురామరాజుకు ఘన సన్మానం

అనంతపురం,

సెప్టెంబరు 10 ప్రభాతవార్త

ఎపి బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ రాష్ట్ర చైర్మన్, టిఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామరాజును సూపర్ సిక్స్, సూపర్ హిట్ మహాస భకు హాజరైన సందర్భంగా టిఎన్‌టి యుసి రాష్ట్ర ప్రధానకార్యదర్శి కుంచపు వడ్డే వెంకటేష్, పద్మశాలి సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసి హులు, టిఎన్‌టియుసి సత్యసాయి జిలా అధ్యక్షుడు తాడాల నాగభూషణం, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కడియాల కొండన్న, వడ్డెర సంఘం నాయకులు కుంచపు కార్తీక్, సుధాకర్, రామాంజీ, వెంకటేశు, బ్రహ్మయ్య తదితరులు బుధవారం ఘనంగా సన్మానించారు.



టిఎన్‌టియుసి నేతను సన్మానిస్తున్న నాయకులు

## జెసి పవన్‌రెడ్డితో కలిసిన చిన్న జలాలపురం సుధాకర్

శింగనమల,

సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించిన సూపర్‌సిక్స్-సూపర్‌హిట్ విజయోత్సవ సభ కార్యక్రమానికి విచ్చేసిన జెసి పవన్‌కుమార్‌రెడ్డిని మండల పరిధిలోని చిన్న జలాలపురం గ్రామానికి చెందిన టిడిపి యూత్ నాయకుడు సుధాకర్, అక్కులప్పలు మర్యాద పూర్వకంగా కలిశారు.



జెసి పవన్‌రెడ్డి తో చిన్న జలాల పురం సుధాకర్

## వీరనారి ఐలమ్మ పోరాటం అమోఘం


### - మండల రజక సంఘం అధ్యక్షుడు రమణ

తలుపుల, సెప్టెంబర్10, ప్రభాతవార్త: వీరనారి ఐలమ్మ సాయుధ పోరా టం అమోఘమని మండల రజక సంఘం అధ్యక్షులు రమణ పేర్కొన్నారు. బుధవారం ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలను రాష్ట్ర రజకుల సంఘం ఆధ్వర్యంలో మండలంలోని రజకులు అందరూ కలిసి కుమ్మరపేట ధోబిఘా ట్ సమీపంలో ఆమె విగ్రహా నికి పూలమాలలు వేసి ఘన నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజం నిరంకుశత్వ పాలన నుంచి విముక్తి పొందేందుకు విరోచిత పోరాటం చేసిన వారిలో ఐలమ్మ ఒక నిప్పు రావు లాంటిదని కొనియాడారు. ఎంతోమందికి స్ఫూర్తిని న్నిపి వారిని చైతన్య పరుస్తూ రైతులకు, ఇటు కూలీలకు ఏకం చేసి ఉద్యమాలు చేసిన ఘనత ఐలమ్మకు దక్కుతుందన్నారు. ఐలమ్మ 1895లో జన్మించి 1985 సెప్టెంబర్ 10న మరణించింది అన్నారు. అటువంటి వీరవనితను మనము ఎప్పటికీ మర్చిపోకూడదన్నారు. ఈ కార్యక్రమంలో రవి, భోగాది, ఆంజనేయులు, ఓబులమ్మ, అరుణ, రమేష్ బాబు తదితరలు పాల్గొన్నారు.



ఐలమ్మకు నివాళులర్పిస్తున్న దృశ్యం

## సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభకు భారీ ఎత్తున తరలిన జనసైనికులు



సభకు తరలి వెళుతున్న జన సైనికులు

యాడికి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా వేదికగా జరిగిన సూపర్ హిట్ సూపర్ సిక్స్ సభకు యాడికి మండల వ్యాప్తంగా జనసేన పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ కదిరి శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో జనసేన నాయకులు, వీరమహిళలు, జనసైనికులు బుధవారం భారీఎత్తున తరలివెళ్లారు. మండల కన్వీనర్ సునీల్‌కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఏడాదిన్నర కాలంలోనే 80 శాతం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి ప్రజాప్రభుత్వం అనిపించుకుందన్నారు రాబోయే కాలంలో మిగిలిన పథకాలన్నీ అమలు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ చేపట్టిన శాఖలన్నింటినీ సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని ప్రతి కుటుంబానికి 25 లక్షల ఆరోగ్య బీమా తీసుకురావడం వల్ల ఎంతోమందికి మేలు జరుగుతుందని నిత్యం ప్రజా క్షేమం గురించి ఆలోచించే పవన్‌కళ్యాణ్ వెంట నడవటం గర్వంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జాకీర్, ప్రధాన కార్యదర్శులు మధుఆచారి, నాగభూషణం, వెంకటేష్, దస్తగిరి, మార్కెట్ యార్డు కమిటీ మెంబర్ అబ్దుల్ రహీమాన్, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

# యూరియా కృత్రిమ కొరత సృష్టించడం సరికాదు - విజిలెన్స్ అధికారులు తనిఖీలు

అనంతపురం కలెక్టరేట్ సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

అనంతపురము ఉమ్మడి జిల్లా విజిలెన్స్ అండ్ ఎంఫోర్సు మెంట్ అధికారి వై బి పి టి ఏ . ప్రసాద్ ఆదేశాల మేరకు అనంతపురము జిల్లా మరియు టౌను నందు ఎరువుల దుకాణాలలో తనిఖీలు నిర్వహించడమైనది. ఇందులో భాగముగా 3 ఎరువుల దుకాణాలలో తనిఖీలు చేయడమైనది. తనిఖీలలో ఒక (01) ఎరువు దుకాణ లో భౌతిక నిలువలు, ఈ పాస్ మిషన్ లో వున్న నిలువలతో పోల్చి చూసినపుడు స్వల్ప వ్యత్యాసాలు గుర్తించడం జరిగినది. ఇది క్లాస్ 3 4, ఎఫ్ సి ఓ యాక్ట్ , 1985 మేరకు 48,200/ విలువ గల వివిధ రకముల 1.20 మెట్రిక్ టన్నుల ఎరువులను తాత్కాలికంగా అమ్మకం నిలుపుదల చేయమని సంబంధిత వ్యవసాయాధికారుల ద్వారా నోటిసు ఇవ్వడం జరిగినది. యూరియాను కృత్రిమ కొరత సృష్టించడం, అధిక ధరలకు అమ్మడం, స్టాకు వున్నా నో స్టాక్ బోర్డు పెట్టడం లాంటివి చేసి రైతులకు ఇబ్బందులు గురిచేసిన ఎడల సంబదిత బాధ్యులపై భారతీ య న్యాయ సంహిత చట్టం, 2023, ఎఫ్ సి ఓ , 1985 మరియు ఈసీ యాక్ట్ , 1955 మేరకు కఠినమైన చర్యలు తీసుకోబడును అని ప్రాంతీయ నిఘా అధికారి వై బి పి టి ఏ . ప్రసాద్ హెచ్చరించారు. ఈ తనిఖీలలో డిఎస్పి. ఎం.నాగభూషణం; వ్యవసాయ అధికారి జే. వాసు ప్రకాష్; ఎస్ ఐ. గోపాలుడు విజిలెన్సు సిబ్బంది మరియు స్థానిక వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.



ఫర్టిలైజర్ షాపుల పై విజిలెన్స్ తనిఖీలు చేస్తున్న దృశ్యం

# సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభకు భారీగా తరలిన కూటమి నాయకులు

ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :

కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అనంతపురంలో బుధవారం నిర్వహించిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభకు మండల వ్యాప్తంగా టిడిపి, బిజెపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. పుట్టపర్తి శాసనసభ్యులు పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రివర్యులు డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనాల్లో వెళ్లారు. కన్వీనర్ జయచంద్ర, జడ్పీటీసి మాజీ సభ్యులు పిట్టా ఓబుళరెడ్డి, పార్లమెంట్ తెలుగు రైతు మీడియా కో ఆర్డినేటర్ డాక్టర్ జాకీర్ అహ్మద్, ఓడీసీ, అల్లాపల్లి సింగిల్ విండో అధ్యక్షులు తుమ్మల మహబూబ్ బాష, శివారెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు నిజాం, సురేష్, బుద్దల ప్రవీణ గోపీనాథ్ రెడ్డి, మస్తానమ్మ, సింగిల్ విండో డైరెక్టర్లు శంకర, ముసల్ రెడ్డి, నారాయణ, బాలు, నియోజకవర్గ బీసీ సెల్ కార్యదర్శి ఇడగుట్ట ఆంజనేయులు, మాజీ కన్వీనర్ రాజారెడ్డి, యూ నిట్ కన్వీనర్ దండగల చిన్నకే శవులు, ఐటీడీపి షాన వాజ్, బాలకృష్ణారెడ్డి, డీలర్లు జయచంద్రారెడ్డి, బడిశం రామాం జనేయులు, షామూన్, గంగుల ప్ప, ఎమ్మార్వో గంగాద్రి, మండోజి అరీఫ్ ఖాన్, సాదీ నాగరాజు, చాంద్ భాషా, సి సురేష్, ఇరాషద్, ఆంజనరెడ్డి, సాంబశివారెడ్డి, ఇమ్రాన్, డీజే రమణ, రాఘవ, కుంచెపు నాగరాజు, గట్టుమీద శీనా, మైకు రమణ, ఉప్పలపాటి వెంకటరమణ, వెంకటరమణ, బీజేపి, జనసేన మండల పార్టీ కన్వీనర్లు వీరాంజనేయులు, ఈశ్వర్, నాయకులు కొండబోయిన సతీష్ తదితరులు వెళ్లారు.



సభకు బయలుదేరిన టిడిపి నాయకులు

# సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభకు తరలిన కాకర్ల వర్గం

## - ఔటర్ రింగ్ రోడ్డు వైపు కాన్వాయ్ మళ్లింపు

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో బుధవారం కూటమి ప్రభుత్వం నిర్వహించిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభకు తాడిపత్రికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు కాకర్ల రంగనాథ్ తన వర్గంతో భారీ కాన్వాయ్‌తో బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా కాకర్ల రంగనాథ్ తోట వద్దకు ఆయన వర్గీయులు భారీ సంఖ్యలో చేరుకున్నారు. తోటలో కాకర్ల బ్రదర్స్ కాకర్ల రంగనాయకులు, కాకర్ల జయుడు ఆధ్వర్యంలో విందు భోజనం ఏర్పాటు చేశారు. అనంతరం పోలీసుల సూచన మేరకు తాడిపత్రి ఔటర్ బైపాస్ ఆటోనగర్ మీదుగా దాదాపు 250 వాహనాల్లో అనంతపురంకు వెళ్లారు. ఇది ఇలా వుండగా ఇదివరకే జె.సి, కాకర్ల వర్గీల మధ్య మనస్పర్ధలు వున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో కాకర్ల రంగనాథ్‌కు ప్రోటోకాల్ లేకుండా సూపర్ హిట్ సభకు సంబంధించిన స్టిక్కర్లను ఏర్పాటు చేసుకోకూడదని ఆంక్షలు విధించారు. దీంతో తెదేపా నాయకుడు కాకర్ల రంగనాథ్ కేవలం తెలుగుదేశం పార్టీ జెండాలను మాత్రమే కాన్వా య్‌కు కట్టుకొని వెళ్లారు. అయినప్పటికీ జె.సి వర్గీయులు కాకర్ల రంగనాథ్ కార్లను అడ్డుకు ంటారేమో నని ముందస్తు చర్యలో భాగంగా నందలపాడులోని ఫ్లైఓవర్ వద్ద పోలీసులు బందో బస్తు ఏర్పాటు చేశారు.



అనంతపురంకు తరలివెళుతున్న కాన్వాయ్

## సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభకు తరలివెళ్ళిన టిడిపి నేతలు

యల్లనూరు, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్‌ల సమక్షంలో బుధవారం జరిగిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ బహిరంగసభకు యల్లనూరు మండలం నుండి టిడిపి మండల కన్వీనర్ దొడ్లో రామాంజినేయులు ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో ప్రత్యేక వాహనాలు, బస్సుల్లో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్ళారు. తరలివెళ్లిన వారిలో టిడిపి నాయకులు రామకృష్ణారెడ్డి, చంద్రశేఖర్‌నాయుడు, డైరెక్టర్ దొడ్లో సుబ్బారాయుడు, క్లస్టర్ ఇన్‌చార్జ్ వేణుగోపాల్‌నాయుడు, రామచంద్రారెడ్డి, పాపానాయుడు, తదితరులు పాల్గొన్నారు.



సభకు తరలివెళుతున్న టిడిపి నేతలు

## విజయోత్సవసభకు తరలివెళ్లిన టిడిపి నాయకులు

పుట్లూరు,

సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్స వ సభకు పుట్లూరు మండలం నుండి టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్దసంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటిని కూట మి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిన్నరలోపే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అమలు చేయడంపై సూపర్ సిక్స్ సూపర్ హిట్ పేరుతో ఈ విజయోత్స వ సభను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ విజయోత్స వ సభకు మండల నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనాలు, బస్సుల్లో నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్దఎత్తున తరలివెళ్ళారు.



సభకు తరలివెళుతున్న టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు

## 26న శ్రీమహాలక్ష్మిదేవి హోమం

తాడిపత్రిటౌన్,

సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని వడ్లపాలెంలో వెలసిన శ్రీకాళికాదేవి అమ్మవారి దేవస్థానంలో ఈ నెల 26వతేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు శ్రీమహాలక్ష్మిదేవి హోమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు వీరబ్రహ్మం ఆచార్యులు తెలిపారు. దసరా నవరాత్రులు సందర్భంగా అత్యంత శుభప్రదమైన పంచమి తిథిని పురస్కరించుకుని శ్రీమహాలక్ష్మిదేవి హోమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. కావునా ఈ హోమంలో పాల్గొనదలచిన భక్తులు ముందుగా (9989434797) సంప్రదించాలని అర్చకులు తెలియచేశారు.



శ్రీకాళికా దేవి అమ్మ వారు

## డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్‌కు స్వాగతం పలికిన జె.సి పవన్‌రెడ్డి

తాడిపత్రిటౌన్,

సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో బుధవారం కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభకు విచ్చేసిన రాష్ట్ర డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌కు హెలిప్యాడ్ వద్ద అనంతపురం జిల్లా టిడిపి నాయకులు జె.సి పవన్‌రెడ్డి స్వాగతం పలికారు.



డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్‌కు స్వాగతం పలుకుతున్న జె.సి పవన్‌రెడ్డి

## సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయి

( మొదటి పేజీ తరువాయి )ఉన్న సమస్య డంపింగ్ యార్డ్ తరలింపు ప్రక్రియను ప్రారంభించామని త్వరలో డంపింగ్ యార్డ్ తరలింపు పూర్తి అవుతుందని అన్నారు. మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తూ సూపర్ సిక్స్ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని అన్నారు. సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అన్ని వర్గాలకు శ్రేయస్కరంగా ఉండే పథకాలను రూపొందించి ఏడాదిన్నర కాలంలోనే పథకాల అమలు సాధించిందని ఇలాంటి ప్రభుత్వం మరిన్ని ప్రజా ప్రయోజన కార్యక్రమ రూపకల్పనలో నడుస్తుందని అన్నారు తాడిపత్రి ఎమ్మెల్యే జేసి అస్మిత్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం హయాంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతో కలసి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందని ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని పేర్కొన్నారు. గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ యువత మహిళల వృద్ధుల శ్రేయస్సు కోసం కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అద్భుతంగా పనిచేస్తున్నాయని అన్నారు. కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ కు పెద్ద ఎత్తున హాజరైన జనవాహిని చూస్తుంటే కూటమి ప్రభుత్వం చేపట్టే పనులు ప్రజలకు ఎంత చేరువయ్యాయో తేటతెల్లమవుతుందని అన్నారు. హిందూపురం పార్లమెంట్ సభ్యులు పార్థసారథి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో రాష్ట్రం పురోగతి వైపు నడుస్తుందని గత పాలకులు చేసిన తప్పిదాలు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని అన్నారు అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారా యణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల శ్రేయస్సు కోసం రూపొందించిన సూపర్ సిక్స్ పథకాలు అద్భుత ఫలితాలను ఇస్తున్నాయని అన్నారు సింగనమల ప్రాంతంలో పుట్లూరు ఎల్లనూరు మండలాలకు గండికోట రిజర్వాయర్ ద్వారా నీటి తరలింపు చేపట్టాలని సీఎంను కోరారు.

# మండుటెండలో అనంతపురం సూపర్ సిక్స్ విజయోత్సవ సభ గ్రాండ్ సక్సెస్

( మొదటి పేజీ తరువాయి ) వెళ్లి కార్యకర్తలు, నాయకులతో ఆయా ఎమ్మెల్యేలతో కలిసి సభ విజయవంతానికి సమాయత్తం చేశారు . అనంతపురం నగరంలో నేతల ఇళ్లకు మంత్రులు తేనీటి విందు స్వీకరిస్తూ అక్కడే సూపర్ సిక్స్ విజయోత్స వ సభలో విజయవంతం కోసం సమాలోచన చేస్తూ వచ్చారు.. ఆ విధంగా రాష్ట్ర మంత్రులు, జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర నాయకుల, మూడు పార్టీల కార్యకర్తలు, అభిమానుల ప్రయత్నం ఫలించింది. సీఎం చంద్రబాబు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రసంగాలకు కార్యకర్తలు, నాయకుల నుంచి సభలో మంచి స్పందన లభించింది. సీఎం చంద్రబాబు నాయుడు దాదాపు సభలో గంటసేపు ప్రసంగించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన ప్రసంగం పదినిమిషాలు కూడా సాగలేదు. పవన్ కళ్యాణ్ క్లుప్తంగా మాట్లాడడం వల్ల జనసేన అభిమానులను నిరాశపరిచినట్లు అయ్యింది. ఎండ వేడిమి ఎక్కువగా ఉండడం వల్లే తమ నేత పవన్ కళ్యాణ్ తక్కువసేపు మాట్లాడారని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. పవన్ కళ్యాణ్ కంటే బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ ఎక్కువసేపు మాట్లాడారు అని చెప్పొచ్చు.. ఏది ఏమైనా సభ సక్సెస్ అయింది. సభ విజయవంతంతో కూటమ పార్టీల నేతలు ఆనంద వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఆశీర్వాదంతో తమ హిట్ కాంబినేషన్ కొనసాగుతుందని సీఎం చంద్రబాబు సభా వేదికగా ప్రకటించారు. అనంతపురంలోని ఇంద్రప్రస్థానగర్ వద్ద ఏర్పాటు చేసిన ఎన్డీఏ కూటమి 15 నెలల పాలనా విజయాలపై ఏర్పాటు చేసిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ బంపర్ హిట్ అయ్యింది. అని చెప్పొచ్చు.ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ సహా టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలకు చెందిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు ఈ భారీ బహిరంగ సభకు హాజరయ్యారు. బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు సభా వేదికపైకి వస్తూనే కూటమి అగ్రనేతలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్, మాధవ్ లు సూపర్ సిక్స్ జెండాలతో ర్యాంప్ పైకి వెళ్లి పార్టీ శ్రేణులకు, ప్రజలకు అభివాదం చేశారు. జెండాలు ఊపుతూ ఉత్సాహ పరిచారు. ప్రతిగా ప్రజలు, పార్టీ శ్రేణుల నుంచి అమితమైన స్పందన కనిపించింది. ఈలలు వేస్తూ, జైసీబీఎన్, పవన్ కళ్యాణ్ అంటూ నినాదాలతో విజయోత్స వ సభా ప్రాంగణం మార్మోగింది. సభా వేదిక నుంచి ఆటో డ్రైవర్లకు అనుకోని కానుకను సీఎం చంద్రబాబు ప్రకటించారు. దసరా రోజున ఆటో డ్రైవర్లందరి కి ఆర్థిక సాయం 15,000 రూపాయలు ఇస్తామని సీఎం సభ ద్వారా హామీ ఇచ్చారు. రాయలసీమలో హంద్రీనీవా, గాలేరు నగరి, తెలుగు గంగ ప్రాజెక్టులు తెలుగుదేశం హాయంలో వచ్చినవే. సీమ పల్లెల్లో ఫ్యాక్షన్ అంతం చేసినా...నీళ్లు తెచ్చినా ఆ ఘనత మనదే. సీమలో అన్ని చెరువుల్లోకి నీరు వస్తోంది. భవిష్యత్ లో 52 సీట్లు మనమే గెలవ బోతున్నాం. 15 నెలల పాలనతో సీమలో కూటమి మరింత బలపడింది. సాగునీటి ప్రాజెక్టులతో ఎడారి నేలకు జీవం పోశాం. కియా కార్ల పరిశ్రమ తెచ్చాం. అనంతను దేశంలో బ్రాండ్ చేశాం. నేడు మళ్లీ అనంతపురం అభివృద్ధికి బ్లూ ప్రింట్ అమలు చేస్తున్నాం. రూ. 3850 కోట్లతో హంద్రీ నీవా ద్వారా కృష్ణమ్మను కుప్పం వరకు తీసుకువెళ్లాం. 5 ఏళ్ల వాళ్ల చేయలేని పనిని 100 రోజుల్లో చేశాం. మనం నిర్మించిన సాగునీటి ప్రాజెక్టులు నేటి ఆధునిక దేవాలయాలు. సమర్థ నీటి నిర్వహణతో సీమకు జలకళ తెచ్చాం. దీన్ని శాశ్వతం చేస్తాం. ఎవరు అడ్డుపడినా సీమ అభివృద్ధి ఆగదు. సూపర్ సిక్స్ సభ సూపర్ హిట్ చేసిన అనంతపురం జిల్లాకు ధన్యవాదాలు. జీడిపల్లి, భైరవానితిప్ప ఎత్తిపోతల పథకం, జీడిపల్లి, పేరూర ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెడతాం. ఉరవకొం డ, కల్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గాలకు నీరిచ్చేలా హంద్రీనీవా 36 ఏబీసీ ప్యాకేజీలపై దృష్టి పెడతాం. మడకశిర బ్రాంచ్ కెనాల్ ఆధునీక రణపై దృష్టి పెడతాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు తన ప్రసంగంలో తెలిపారు.


**లక్ష్మి గణపతి పరస్పర సహకార సమితి లిమిటెడ్**

Reg.No.AMC/ATP/DCP/2019/4882

సూర్యనగర్, అనంతపురము

**సర్వసభ్య సమావేశమునకు ఆహ్వానము**

సంఘ సభ్యులందరికీ తెలియచేయడమేమనగా సంఘం సర్వసభ్య ఆరవ సమావేశము 27-09-2025వ తేదీన, శనివారం ఉదయం 11 గంటలకు సంఘం కార్యాలయ సముదాయములో జరుపుటకు తీర్మాణం చేయబడినది. కావున సభ్యులందరినీ ఈ సమావేశమునకు ఆహ్వానించడమైనది. ఈ సమావేశమునకు సభ్యులందరూ తప్పక హాజరై సభను జయప్రదం చేయవలసినదిగా కోరడమైనది. ఇట్లు

ముఖ్య పరిపాలన అధికారి

# జిల్లాకు జీవనాడి పేరూరు, భైరవానితిప్ప ప్రాజెక్టులు

## - ఈ రెండు ప్రాజెక్టులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి - సూపర్ సిక్స్‌సూపర్ హిట్ సభలో ముఖ్యమంత్రిని కోరిన ఎమ్మెల్యే సునీత - ఈ ఏడాదే 2ప్రాజెక్టుల పనులు ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ



సభ వేదికపై మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత



వేదికపై సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, బిజెపి అధ్యక్షులు మాధవ్‌లతో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లాకు పేరూరు, భైరవాని తిప్ప ప్రాజె క్టులు జీవనాడుల్లాంటివని ఈ రెండు ప్రాజెక్టులను పూర్తిచే యాలని సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభా వేదిక మీద ముఖ్య మంత్రి చంద్రబాబుకు రాప్తా డు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు.

బుధవారం అనంత పురంలో జరిగిన సూపర్ సిక్స్ విజయోత్స వసభలో ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నారన్నారు. పింఛన్ల పెంపు, మెగా డీఎస్సీ, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి పథకాలను అమలు చేసి మహిళాలోకానికి అండగా నిలిచారన్నారు. ఈరోజు రాష్ట్రంలో ప్రతి మహిళ ప్రభుత్వ పని తీరుపై హర్షం వ్యక్తం చేస్తున్నార న్నారు. అన్నదాత సుఖీభవ ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 2వేలు, రాష్ట్ర ప్రభుత్వం 5వేలు కలిపి 7వేల రూపాయలు అందించారన్నారు. ఇలా పథకా లన్నీ అమలు చేసి మా అనంతపురం జిల్లాలో సభ ఏర్పాటు చేసినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఒక సైకో సీఎం వల్ల రాష్ట్రంతో పాటు.. మా ప్రాంతం కూడా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొందని సునీత అన్నారు. గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో పేరూరు ప్రాజెక్టు కోసం 803 కోట్లు నిధులు మంజూరు చేసి పనులు కూడా ప్రారంభించిందన్నారు. ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లక భూములు ఇచ్చిన రైతులు పరిహారం కోసం ఎదురు చూస్తున్నారన్నారు. రైతులకు పరిహారం అందిం చేలా చూడాలని జలవనరుల శాఖ మంత్రితో పాటు ముఖ్యమంత్రి చంద్రబా బును విజ్ఞప్తి చేశారు. అలాగే భైరవానితిప్ప ప్రాజెక్టు కూడా పూర్తి చేస్తే.. ఈ ప్రాంతం సస్యశ్యామలమవుతుందన్నారు. ఇప్పటికే హంద్రీనీవా ప్రాజెక్టును పూర్తిచేసి ఈ ప్రాంతానికి నీరు ఇస్తున్నందుకు ఎమ్మెల్యే సునీత ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగం ముగిసిన తర్వాత జిల్లాకు కొన్ని ప్రత్యేక వరాలు ప్రకటించారు. ఇందులో భాగంగా జీడిపల్లి నుంచి పేరూరు, భైరవాని తిప్ప ప్రాజెక్టులకు నీరు అందించే పనులు ఈ ఏడాదే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి ప్రకటనపై ఎమ్మెల్యే పరిటాల సునీత రాప్తాడు నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# కూటమి సర్కార్ పెట్టుబడులు, ఉపాధి అవకాశాలతో రాష్ట్రానికి సుసంపన్నత...!

## "రాష్ట్రానికి కొత్త దిశ, కొత్త దృష్టి" - సూపర్ సిక్స్ విజయోత్సవ సభలో మంత్రి సత్యకుమార్

ధర్మవరం,సెప్టెంబర్10 (ప్రభాతవార్త)

అనంతపురం నగరంలో ఘనంగా నిర్వహించిన "సూపర్ సిక్స్ – సూపర్ హిట్ విజయోత్సవ బహిరంగ సభ"కు ముఖ్యమంత్రి చంద్రబాబు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు మాధవ్ ముఖ్య అతిథులుగా విచ్చేసిన సందర్భంగా వారికి రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సభలో మాట్లాడిన మంత్రి సత్యకుమార్ యాదవ్, కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను, రాష్ట్ర ప్రజల పట్ల ప్రభుత్వం చూపుతున్న చిత్తశుద్ధిని ఉద్దేశిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. గత ఏడాది ప్రజాస్వా మ్య పండుగలో ఈ రాష్ట్ర ప్రజలు ఇచ్చిన తీర్పు ద్వారా భారతీయ జనతా పార్టీ, తెలుగు దేశం పార్టీ, జనసేన పార్టీల కూటమి అధికారం లోకి వచ్చిందని, ఈ కూటమి నాయకత్వం దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గార్ల ప్రజలకు ఇచ్చిన హామీలను సత్యసంధతతో నెరవేర్చుతూ ఉన్నారని తెలిపారు."కేంద్రంలో, రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడిన తరువాత అభివృద్ధి దిశగా గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయని మంత్రి తెలి పారు. "ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి, ప్రతి పేద కుటుంబం సంక్షేమాన్ని అందుకోవడానికి కూటమి ప్రభుత్వం దృఢసంకల్ప ంతో ముందుకు సాగుతోంది" అని అన్నారు.కూటమి ప్రభుత్వం చెప్పిన ప్రతి హామీని కచ్చితంగా నెరవేర్చుతోంది. 65 లక్షల మందికి సామాజిక పింఛన్లు, 68 లక్షల మంది తల్లులకు తల్లికి వందనం, ఒక కోటి అక్కచెల్లెమ్మలకు దీపం2 పథకం, 2 కోట్ల మందికి పైగా ఉచిత బస్సు ప్రయాణం – ఇవన్నీ కూటమి సర్కార్ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానం అమలవుతుందనే విశ్వాసం కల్పిస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని మరింత ముందుకు తీసుకువెళ్తూ, పోలవరంను పూర్తి చేయడం, రాజధానిని నిర్మించడం, ఎక్స్‌ప్రెస్‌వేలు, పోర్టులు, రోడ్లు నిర్మించడం వంటి భారీ ప్రాజెక్టులు వేగంగా అమలు అవుతున్నాయని మంత్రి వివరి ంచారు. "సంక్షేమం – అభివృద్ధి సమాంతరంగా నడుస్తూ, లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించడంతో పాటు, లక్షలాది యువతకు ఉపాధి అవకా శాలు కల్పిస్తున్నది కూటమి ప్రభుత్వం" అని ఆయన హామీ ఇచ్చారు.ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం యూనివర్సల్ హెల్త్ పాలసీ తీసుకురావడం ద్వారా రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి ఉచిత వైద్య సదుపా యాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అదేవిధంగా వైద్య విద్యార్థులకు నాణ్యమైన వైద్య విద్య అందించడానికి కొత్త మెడికల్ కళాశాలల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు.గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తూ"గత ఐదేళ్లలో పరదాల చాటున, బ్యారికేడ్ల మాటున తిరిగిన ఆ నాయకత్వం రాష్ట్రంలోని నీరు, నింగి, నెల, నిప్పు, ధూళి పంచభూతాల వరకు దోచుకుంది. ప్రజల హక్కులను సైతం హరిసి, రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి, రాష్ట్రాన్ని అప్పుల పాలజే సింది. ఈ క్లెప్టోక్రసీ గ్యాంగ్ ప్రజల్లో అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తోంది. కానీ ఈ రాష్ట్ర ప్రజలు వారిని బట్టబయలు చేశారు" అని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు.చివరిగా మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రజలను ఉద్దేశిస్తూ,"ప్రజాస్వామ్య విరోధులైన ఈ క్లెప్టోక్రసీ గ్యాంగ్, మాయమశ్చి ంద్రులు, మారీచులను రాజకీయ భూస్థాపితం చేయాల్సిన సమయం వచ్చింది. అభివృద్ధి, సంక్షేమం, సమగ్ర సుసంపన్నత కోసం కూటమి ప్రభుత్వాన్ని మరింత బలోపేతం చేయాలని ప్రతి ఒక్కరు సంకల్పం తీసుకోవాలి" అని పిలుపునిచ్చారు.



మాట్లాడుతున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

# ప్రజాసంక్షేమమే లక్ష్యంగా చంద్రబాబునాయుడు పథకాలు

## - 14 నెలల కాలంలో సూపర్-6 పథకాల అమలు చారిత్రాత్మకం - గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం - అనంతకు వేలాదిగా తరలిన శ్రేణులకు పామిడిలో ఎమ్మెల్యే గుమ్మనూరు అన్నదానం



అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం.



బస్సులో అరకొరగానే అనంతకు తరులుతున్న మహిళలు.

పామిడి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని గుంతక ల్లు ఎమ్మెల్యే గుమ్మ నూరు జయరాం పేర్కొన్నారు. అనంత పురం లో జరుగుతున్న సూపర్ -6 సూపర్ హిట్ విజయోత్సవ సభకు తరలివెళ్తున్న వేలాదిమంది ఎన్డీఏ కూటమి పార్టీల శ్రేణులకు గుంత కల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం బుధవారం పట్టణ శివారు ప్రాంతం జాతీయరహదారి ప్రక్కన అన్నదానం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఆదర్శ వంతంగా తీర్చిదిద్దటమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ లక్ష్యం అన్నారు. ప్రభుత్వం సాధిస్తున్న ప్రగతి అమ లు చేస్తున్న పథకాలతో ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చన హామీల మేరకు కేవలం 14 నెలల కాలంలో సూపర్-6 పథకా లను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కు తుందన్నారు. అనంతరం వారంతా ప్రత్యేకంగా ఏర్పాటైన బస్సుల్లో అనంత పురంకు తరలివెళ్ళారు.

**బస్సులన్నీ అనంత సభకు ప్రయాణికులకు తప్పని ఇక్కట్లు :**

ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అనంతపరంలో జరుపుతున్న సూపర్-6 సూపర్ హిట్ విజయోత్సవ సభకు ఆర్టీసీ బస్సులన్నింటినీ తరలించటంలో ప్రయాణికులకు ఇక్కట్లు తప్పలేదు. అరొకరగా రాకపోకలు సాగిస్తున్న టువంటి బస్సుల్లో ప్రయాణాలను కొనసాగించలేక ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆర్టీసీని అన్నివిధాల అభివృద్ధి చేస్తాం.. భవిష్య త్తులో ప్రయాణికుల సౌకర్యార్థం మరిన్ని బస్సులను అందుబాటులోకి తీసు కొచ్చి వారికి సౌకర్యాలను కల్పిస్తామని ప్రకటిస్తున్న ప్రభుత్వం ఇప్పుడేమో తమ ప్రభుత్వ ప్రచార సభకు ఆర్టీసీ బస్సులను తరలించి ప్రయా ణికులను ఇబ్బందులకు గురిచేయటం ఎంత వరకూ సమంజసమని ప్రశ్నిస్తున్నారు.

**విజయోత్సవ సభకు జనసమీకరణలో నాయకుల అవస్థలు :**

అనంతపురంలో జరుగుతున్న విజయోత్సవ సభకు జనాన్ని సమీకరించటంలో ఎన్డీఏ కూటమి పార్టీల శ్రేణులు అవస్థలు ఎదుర్కొన్నారు. గత రాత్రికే పట్టణానికి సంబంధించిన 40 బస్సులు, గ్రామాలకు సంబంధించిన 35 బస్సులు పామిడికి చేరుకున్నప్పటికీ కూటమి పార్టీల నాయకణం బస్సుల వద్దకు చేరుకోకపోవటంతో భారీ జనసమీకరణ సాధ్యమేనా.. అన్న అనుమానాలు వ్యక్తమయ్యాయి. అయితే గ్రామైఖ్య సంఘాల మహిళలు, వార్డుల్లోని ప్రజల వద్దకెళ్ళిన కూటమి పార్టీల నాయకగణం మీరంతా అనంత సభకు ప్రత్యేక బస్సుల్లో రాకపోతే ప్రభుత్వం నుండి వస్తున్న పథకాలను నలిపివేయిస్తామని భయభ్రాంతులకు గురిచేసినట్లు బోగట్ట. ఇదిలావుండగా పామిడి మండలంలో కూటమి పార్టీల నాయకులు ఎవరికి వారే యమునా తీరు అన్న చందంగా వ్యవహరించటం కారణంగా ఇక్కడ నుండి అనుకున్న విధంగా జనాన్ని తరలించలేక పోయా రన్నది జగమెరిగిన సత్యమని పలువురు బహిరంగంగా వాఖ్యానిస్తుండటం గమనార్హం.

# గత వైసిపి ప్రభుత్వం రాక్షస పాలనలో దళితులకు అన్యాయం - ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు



సీఎం సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు

మడకశిర టౌన్ సెప్టెంబర్ 10 ప్రభాతవార్త.

గత ఐదు సంవత్సరాల వైసిపి ప్రభుత్వం లో దళితులపై రాక్షస పాలన కొనసాగించి దళితులకు అన్యాయం చేసింది వైసీపీ ప్రభుత్వం అని ఎమ్మెల్యే రాజు సీఎం సభలో మండిపడ్డారు. బుధవారం అనంతపురం పట్టణంలో సీఎం సభలో టిటిడి బోర్డు మెంబర్,ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మా ట్లాడుతూ: గత ఐదు సంవత్సరాల వైసిపి ప్రభుత్వాన్ని కూకటి వేళ్ళతో సహా పెకిలించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ఎన్నికల్లో ఏవైతే హామీలు ఇవ్వడం జరిగిందో ఆ హామీలన్నిటిని ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వచ్చిన తరుణంలో సంవత్సర కాలంలోనే సీఎం చంద్రబాబు సంవత్సరం కాలంలో ప్రతిపక్ష నేతగా హామీలు ఇచ్చరో అవన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ఈరోజు అనం తపురం నడిబొడ్డున విజయ గర్వంతో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చా మని తెలిపారు.గత ఐదు సంవత్సరాల కాలంలో వైసీపీ ప్రభుత్వంలో దళితులు గిరిజనులు మైనార్టీలు అన్ని విధాలుగా అభివృద్ధి నోచుకోక వెనుకబడిన సందర్భాన్ని మనమందరం చూసామని అన్నారు. భారతదేశంలోని దళితు లపై జరిగినటువంటి దాడులు,హత్యలు గత ఐదు సంవత్సరాలలో దేశం లోని నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. దాదా పు దళితులకు సంబం ధించిన 27 పథకాలను రద్దు చేసి దళితులకు అన్యా యం చేసింది గత వైసిపి ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈరోజు చంద్రబాబు ముఖ్య మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత అన్ని సంక్షేమ పథకాలను పునర్మి స్తూ ప్రజలకు అందిస్తూ వస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాబో యే రోజుల్లో భావితరాల భవిష్యత్తుకు పునాదులు వేస్తూ ఒకవైపు సంక్షే మాన్ని అందిస్తూ ముందు చూపుతో ముందుకు వెళు తున్న టువంటి దర్శనీ కుడు నాయక త్వాన్ని మన మందరం బలపర చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఉమ్మడి జిల్లా అనంతపురంలో తెలుగు దేశం పార్టీ, జనసేన పార్టీ, బిజెపి పార్టీ లు అనంతపురంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభకు విచ్చే సినటువంటి ప్రజలకు, నాయకులకు, కార్య కర్తలకు నమస్కారాలు తెలియ జేస్తున్నానని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అన్నారు.

# రాష్ట్రాభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం - ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి



సిఎం చంద్రబాబుకు జ్ఞాపిక అందచేస్తున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి



డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్‌ను సత్కరిస్తున్న ఎమ్మెల్యే జె.సి

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి పేర్కొన్నారు. అనంతపురం నగరంలో బుధవారం నిర్వహించిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే జె.సి అశ్మి త్‌రెడ్డి మాట్లా డుతూ రాజ్యాంగానికి నాలుగు స్తంభాలు ఉన్నట్లే రాష్ట్రానికి కూడా ప్రధాన మంత్రి నరేంద్రమోడి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లు నాలుగు స్తంభాలుగా నిలబడి అభివృద్ధికి బాటలు వేస్తున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలను కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిన్నర కాలంలోనే అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. ఏకకాలంలో పింఛన్లు పెంచడమే కాకుండా తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, దీపం-2 కింద మహిళలకు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిం డర్లు, అన్నదాత సుఖీభవ కింద రైతుల ఖాతాలో నగదు జమ చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకపోతోం దన్నారు. అనం తరం ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు జ్ఞాపిక అందచేశారు. అదేవిధంగా ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ను కూడా ఎమ్మెల్యే జె.సి శాలువాతో సత్కరించారు.

**ఎమ్మెల్యే జె.సి ఆధ్వర్యంలో పెద్దసంఖ్యలో తరలివెళ్లిన టిడిపి శ్రేణులు :**

అనంతపురం నగరంలో బుధవారం నిర్వహించిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభకు తాడిపత్రి ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 300 ఆర్టీసి బస్సులు, 500 ప్రైవేట్ వాహనాల్లో పెద్దసంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివెళ్లారు.

# 15 నెలల్లోనే సూపర్‌సిక్స్ పథకాలు అందించాం

## - శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



బహిరంగ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

రాష్ట్రంలోకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెల్లోనే ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేసి మాట నిలబెట్టుకున్నామని, ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. జిల్లాకేంద్రంలో బుధవారం నిర్వహించిన సూపర్‌సిక్స్-సూపర్‌హిట్ బహిరంగ సభలో ఆమె మాట్లాడు తూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ సూచనలతో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ల పెంపు, మహిళలకు ఉచిత బస్సు, వేదాదికి 3 ఉచిత గ్యాస్ సిలెండర్లు, రైతులకు అన్నదాత సుఖీభవతో 7వేలు తొలివిడతగా ఖాతాల్లో జమా, అన్నా క్యాంటీన్ల ఏర్పాటు, మెగా డిఎస్సీ నిర్వహణ ఇలా చెప్పు కుంటూ పోతే ఎన్నో కార్యక్ర మాలు అమలు చేశామన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ముందు చూపుతో రానున్న కాలంలో మహిళలకు నెలకు 1500 రూపాయలు, నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి కూడా అందిస్తామన్నారు.

# అనంతపురం పేరు దేశవ్యాప్తంగా మారు మ్రోగేలా చేశారు ఎమ్మెల్యే దగ్గుపాటి

## సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభకు వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు - అనుకున్న దానికన్నా ఎక్కువగా గ్రాండ్ సక్సెస్ అయింది - సభా వేదిక నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన దగ్గుపాటి



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ ద్వారా అనంతపురం పేరు దేశవ్యాప్తంగా మారుమ్రోగిందని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభలో ఎమ్మెల్యే దగ్గుపాటి ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రత్యేకంగా కలిశారు. అనంతపురం నగరానికి ప్రత్యేక హెలికాప్టర్ లో వచ్చిన చంద్ర బాబు, పవన్ కళ్యాణ్‌లకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత సభ వేదికపై చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్‌లను సత్కరించారు. వేదికపై ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడు తూ.. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసిన ఘనత ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుకు మాత్రమే దక్కుతుందని అన్నారు. అనంతపురం శాసనస భ్యుడిగా తనకు అవకాశం కల్పించిన ముఖ్య మంత్రి చంద్రబాబు... తొలి విజయోత్సవ సభను.. ఇక్కడ నిర్వహించే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. చరిత్రలో నిలిచిపోయే విధంగా ఈ సభకు జనం తరలి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతపురం అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి చంద్ర బాబుకు అనంతపురం ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. అక్టోబర్2 నాటికి నగరంలో డంపింగ్ యార్డ్ సమస్యకు ముగింపు పలుకుతామని స్పష్టం చేశారు. సభ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సభకు తాము అనుకున్న దానికన్నా ఎక్కువ స్థాయిలో జనం తరలివచ్చారని అన్నారు. సభా ప్రాంగణం జనంతో కిక్కిరిసి పోవడం వల్ల చాలా మంది బయటే ఉండిపోయారన్నారు. కొన్ని చోట్ల ట్రాఫిక్ లోనే జనం ఉండి పోవాల్సి వచ్చిందన్నారు. ఈ స్థాయిలో సభ జరుగుతుందని ఊహించలేదన్నారు. ఇంత పెద్ద ఎత్తున జనం తరలి వచ్చి అర్బన్ నియోజకవర్గంలో సభను విజయవంతం చేసినందుకు పేరుపే రునా కృతజ్ఞతలు చెబుతున్నట్లు దగ్గుపాటి తెలిపారు. సభ గ్రాండ్ సక్సెస్ కావడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఎమ్మెల్యే దగ్గుపాటిని ప్రత్యేకంగా అభినందించారు.

# నూతన జిఎస్‌టి విధానంతో ప్రజలపై తగ్గనున్న భారం

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్



వాకర్స్‌తో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన జిఎస్‌టిలో మార్పుల వల్ల పేద, మధ్య తరగతి ప్రజలపై భారం తగ్గుతుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ పేర్కొన్నారు. జిఎస్‌టితో సబ్‌క సాత్, సబ్‌కా వికాస్ అన్ననినాదంలో భాగంగా నగరంలోని ఆర్ట్స్ కళాశాల నుంచి టవర్‌క్లాక్ వరకు బిజెపి నేతలు బుధవారం వాకర్స్ తో మమేకమయ్యారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన జిఎస్‌టి విధానంపై ప్రజల అభిప్రాయాలను ఆయన తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతన జిఎస్‌టి విధానం అమల్లోకి వస్తే నిత్యావసర వస్తువులు, ఇతర రంగాలలో నూతన మార్పులు చేకూరు తాయన్నారు. అన్ని రంగాలపై భారం తగ్గి ధరలు తగ్గే అవకాశం ఉందన్నారు. ధరలు తగ్గడం వల్ల కొనుగోలు శక్తి కూడా ప్రజల్లో పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకు మార్, రాష్ట్ర సెల్ కన్వీనర్ చిరంజీ విరెడ్డి, రాష్ట్ర నాయకులు కాపు రామచ ంద్రా రెడ్డి, గుడిసె దేవానంద్, సంది రెడ్డి శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు రాజేష్, ప్రధాన కార్యదర్శి అశో క్‌రెడ్డి, మైనార్టీ మోర్చ నాయ కులు మహ్మద్‌రఫి, పార్టీ నేతలు లలిత్‌కుమార్, రత్నమయ్య, ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

# వసతి వెక్కిరిస్తోంది..ఆదర్శం అటకెక్కింది..!

## ః రాత్రి వేళల పీటీ టీచర్,వాచ్‌మెన్ లేరు..వార్డెన్ ఉండరు.! ః రాత్రి వేళల్లో అనధికారికంగా వంటవారే దిక్కు ః జనసంచారం లేనిచోట బాలికల భద్రత ప్రశ్నార్థకం



ఆదర్శ వసతి గృహంలో పడకేసిన పర్యవేక్షణ



తల్లిదండ్రుల వాంగ్మూలం పేరుతో విద్యార్థినులను ఇళ్లకు పంపుతున్న వైనం



పాఠశాలకేమో లేదు సెలవు..వసతి గృహానికెందుకో సెలవు..!

యాడికి(తాడిపత్రి), సెప్టెంబరు 10 ప్రభాతవార్తః

గ్రామీణ ప్రాంతాల్లో ఆంగ్లమాధ్యమ విద్యతో పాటు యుక్తవయసు విద్యా ర్థినులకు భద్రత, భోజనం, వసతి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశం తో ఆదర్శ పాఠశాల లకు అనుసంధానం చేస్తూ వసతి గృహాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఎక్కడో ఉన్న తల్లిదండ్రులు తమ పిల్లలు ప్రభుత్వ వసతి గృహంలో అన్ని సదుపాయాలతో పాటు పాఠశాలకు అందుబాటులో ఉంటారనే ఆశతో ఆదర్శ వసతి గృహాల్లో ఉంచి చదివించుకుంటున్నారు. అయితే యాడికి ఆదర్శ పాఠశాల విద్యార్థినులకు వసతి గృహంలోని భద్రత, వసతి, భోజనం వెక్కిరిస్తున్నా యి. ఇక్కడి వసతి గృహంలో 9,10 తరగతుల విద్యార్థినులతో పాటు ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సర విద్యార్థినులు మొత్తం దాదాపు 96 మంది విద్యార్థినులు ఆశ్రయం పొందుతున్నారు. ఇక్కడి వసతి గృహంలోని విద్యార్థినుల సంరక్షణకు, పర్యవేక్షణకు నియమిం చిన వార్డెన్‌తో పాటు స్వల్పకాలిక ఉపాధ్యాయురాలు(పార్ట్‌టైమ్ టీచర్),రాత్రి కాపలాదారు రాలు ఉండాలి. వంటవారు ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు మాత్రమే విధులు నిర్వహించి వారి ఇళ్లకు వెళ్లిపోవాలి. కానీ ఇక్కడ పార్ట్‌టైమ్ టీచర్, రాత్రి కాపలాదారురాలు పోస్టులు ఖాళీగా ఉన్నా యి. ఉన్న వార్డెన్ కూడా రాత్రి 8 గంటలకు ఇంటికి వెళ్లి మరుసటి రోజు ఉదయం వసతి గృహానికి హాజరవుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వార్డెన్ వారంలో ఒకరోజు మాత్రమే పూర్తిగా సెలవు తీసుకోవచ్చనే నిబంధన ఉంది. రాత్రి 8 గంటలకు వెళ్లిపోవాల్సిన ముగ్గురు వంటవారు మాత్రమే తమది బాధ్యత కాకపోయినా అనధికారికంగా ఇక్కడి విద్యార్థినుల భద్రతను చూడా ల్సి వస్తోంది. దీంతో బాలికల భద్రత ప్రశ్నార్థకంగా మారిందని మండల వ్యాప్తంగా చర్చనడుస్తోంది. జనసంచారం లేని నల్లగుండ్ల మధ్యలో ఈ వసతి గృహం ఉండటంతో ఏదైనా జరగరానిది జరిగితే బాలికల అనారోగ్యం, భద్రతకు సంబంధించి వంటవారు రాత్రివేళల్లో ఏ మేరకు నిర్ణయాత్మకమైన నిర్ణయాలు, బాధ్యత తీసుకుంటారనేది ప్రశ్నార్థకంగా మారింది. అధికారుల పర్యవేక్షణ లేక ఆహారం విషయంలో కూడా విద్యార్థి నులు సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలుస్తోంది. తమ సమస్యలను తల్లిదండ్రులకు చెప్పినప్పుడు వారు అధికారులను నిలదీస్తే ఆ తర్వాత తమను లక్ష్యంగా చేసుకొని మరిన్ని ఇబ్బందులకు గురిచేస్తుంటారని పేరు చెప్పడానికి భయపడే కొందరు విద్యార్థినులు వాపోతున్నారు. ఇక సెలవుల పేరుతో విద్యార్థినులను ఇళ్లకు పంపాలంటే విద్యార్థినులతో వారికిష్టం లేకపోయినా తల్లిదండ్రులకు ఫోన్ చేయించి తమను ఇంటికి తీసుకొని పోవాల్సిందిగా మాట్లాడిస్తారనే విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. ఇటీవల వినాయక చవితి సందర్భంగా 27వ తేదీ వినాయక చవితి, 29న లోకల్ సెలవు, 31న ఆదివారం వంతున అధికారిక సెలవులు రాగా.., సెప్టెంబరు 26, 28, 30 తేదీల్లో అప్రకటిత సెలవులు వదులుతూ తల్లిదండ్రులకు ఫోన్ చేయించి విద్యార్థినులను ఇళ్లకు పంపడం తీవ్ర విమర్శలకు దారితీసింది. ఉన్నతాధికారుల అనుమతి లేకుండా తల్లిదండ్రుల వాంగ్మూలం మేరకే విద్యార్థినులను ఇళ్లకు పంపామని సిబ్బంది చెప్పడం విడ్డూరం. వసతి గృహానికేమో అప్రకటిత సెలవులు వదిలారు. పాఠశాలకు సెలవులు వదలకుండా అదేరోజుల్లో పాఠశాలను నిర్వహించి ఆదర్శం చూపారు. ఇలా ఇష్టారీతిన వసతి గృహ నిర్వహణ సాగుతున్నా అధికారులు చోద్యం చూస్తుండటం విశేషం. వీటన్నింటిని నిశితంగా పరిశీలించాల్సిన పాఠశాల యాజమాన్య కమిటీ(ఎస్ఎంసీ) కూడా కునుకు తీస్తోందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**ః 24 గంటలూ విధులు నిర్వహించాలని ఉద్యోగ బాధ్యత(జాబ్‌చార్ట్)లో లేదు-సత్యవతి, వార్డెన్. ఆదర్శ వసతి గృహం, యాడికి.**

తాను 24 గంటలూ విధులు నిర్వహించాలని జాబ్‌చార్ట్‌లో లేదు. నేను రాత్రి వేళ ఇంటికి వెళితే రాత్రి వేళల్లో ముగ్గురు వంటవారు బాలికలకు భద్రత కల్పిస్తున్నారు. ఈ విషయం ప్రిన్సిపాల్‌కు చెప్పే వెళుతున్నాను.

**ః వార్డెన్ అయినా, వంటవారైనా ఒకటే కదా-ఉష, ప్రిన్సిపాల్, ఆదర్శ పాఠశాల, యాడికి.**

వార్డెన్ రాత్రి వేళ ఇంటికి వెళ్లడానికి నేనే అనుమతి ఇచ్చాను. వసతి గృహానికి అనధికారికంగానైనా వంటవారు కాపలాగా ఉంటున్నారు. ఎవరుంటే ఏమవుతుంది. వార్డెన్ అయినా, వంటవారైనా ఒకటే కదా.

**ః నా దృష్టికి రాలేదు. విచారిస్తాం-కాశప్ప, విద్యాధికారి, యాడికి.**

అప్రకటిత సెలవులపై విచారిస్తే తల్లిదండ్రుల వాంగ్మూలం మేరకు వదిలామని చెప్పారు. ఉన్నతాధికారుల అనుమతి లేకుండా అలా వదలడానికి వీలులేదు. బాలికల భద్రత, రాత్రి వేళల్లో వార్డెన్ గైర్హాజరుపై పూర్తిగా విచారిస్తాం.